



**డెంగ్యూ జ్వరంతో ఓ విద్యార్థి మృతి**
**ప్రబలుతున్న విష జ్వరాలు**
**అమ్మ వారి శాల సమీపంలో జరిగిన సంఘటన**
**ప్రైవేటు వైద్యశాలను ఆశ్రయించిన కుటుంబ సభ్యులు**
**సాధారణ జ్వరముగా భావించారు**
**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారు ఏం చేస్తున్నారో.!**
**విపరీతమైన దోమలే విష జ్వరాలకు కారణం**
**పారిశుద్ధ్యం పై శ్రద్ధ చూపండి**

**పెన్ పవర్, కంభం ఆగస్టు 3**

జ్వరము వస్తే సాధారణ జ్వరం గా భావిస్తారు. ప్రైవేట్ వైద్యశాలను ప్రభుత్వ వైద్యశాలను సంప్రదించి చికిత్సలు పొందడంతో ఒక రెండు రోజుల్లో తగ్గుముఖం పడుతుంటాయి. సాధారణ జ్వరాల లేదా డెంగు జ్వరాల గుర్తించలేకపోతున్నారు. కంభం పట్టణం లోని అమ్మవారి శాల సమీపంలో నివాసం ఉంటున్న భరద్వాజ్ 9వ తరగతి ఓ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నాడు రెండు రోజుల క్రితం తీవ్రమైన జ్వరం రావడంతో ప్రైవేట్ వైద్యశాలలో చేర్పించడం జరిగింది. డెంగ్యూ జ్వరముగా గుర్తించడం జరిగింది. కుటుంబ సభ్యులకు ఎలాంటి విషయం చెప్పకుండా ఉన్నత వైద్యం కోసం ఒంగోలు వెళ్లాలని చెప్పడంతో ఆ విద్యార్థిని తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందడం జరిగింది .విష త్వరలో డెంగీ జ్వరం మా అర్థం కావడం లేదు. వాతావరణంలో వచ్చిన మార్పులతో డెంగీ జ్వరాలు అధికమవుతున్నాయి. పేదల పట్ల పర్యవేక్షణ చేయాల్సిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు కన్నెత్తి చూడకపోవడమే కారణంగా భావిస్తున్నారు . పారిశుద్ధ్య పనుల లోపం దోమల ఉధృతి అధికంగా కనిపిస్తుంది. ఏనాడు ఫాగింగ్ కూడా చేసిన పాపాన పోలేదు. కేవలం కేసులు నమోదవుతున్నా ఆయా శాఖల వారు శ్రద్ధ చూపాల్సిన అవసరం ఎంతో ఉన్నది. అందుబాటులో ఉన్న ప్రైవేటు దవాఖానాలకు పరుగులు తీస్తున్నారు. దోమల ఉధృతితో రోగాలు పెరిగిపోతున్నాయని దోమకాటుకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు సూచిస్తున్నారు. చిన్న పిల్లల నుండి పెద్దల వరకు జ్వరం దగ్గు జలుబు సమస్యలు జనాన్ని పట్టిపీడిస్తున్నాయి. వృద్ధులు జ్వరాలనుంచి బయటపడటం లేదు. దోమకాటు వల్లే రోగాలు వస్తున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా పరిసర ప్రాంతాలు పరిశుభ్రతపై దృష్టి సారించాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు. జ్వరాల బారిన పడిన వారిని వెంటనే గుర్తించి వైద్యం అందించాలని పలువురు కోరుతున్నారు.

పెన్ పవర్
ప్రకాశం
బాపట్ల । । నెల్లూరు

**పోలీసులకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల**

# మధ్య తోపులాట

**-రాష్ట్ర కార్యదర్శిల గృహనిర్బంధం**





**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 3**

తెలుగుదేశం పార్టీరాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వేమూరు నియోజకవర్గ యువజన శ్రామిక రైతు పార్టీ ఇన్చార్జ్ వరి కోటి అశోక బాబు ల మధ్య సవాళ్లు ప్రతి సవాళ్లు మధ్య భట్టిప్రోలు గ్రామ రాజకీయం వేడెక్కింది. ఇన్చార్జి అశోక్ బాబు ఇటీవల సాయిబాబా పై కోడిపం దాలు, పేకాటలు పాటిస్తు న్నారనే అనుచిత ఆరోపణ చేయటంతో స్పందించిన సాయిబాబా బహిరంగ చర్చకు సవాల్ విసిరారు.ఈ నేప థ్యంలో శనివారం మధ్యాహ్నం 11 గంటలకు,భట్టిప్రోలు రథం సెంటర్లో చర్చకు సిద్ధమైన తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి తూ నుగుంట్ల సాయిబాబా. భట్టిప్రోలు రథం సెంటర్లో బహిరంగ చర్చకు సిద్ధమైన ఇద్దరినీ పోలీసులు గృహనిర్బంధం చేశారు.ఉదయం ఐదున్నర గంటలకు పార్టీ కార్యాలయానికి వచ్చిన సాయిబాబాను 6 గంటలకు వచ్చిన పోలీసులు ఆయనను కార్యాలయం నుండి తీసుకువెళ్లి గృహ నిర్బంధం చేశారు. ఉదయం 6 నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు గృహం చేస్తే,సాయిబాబా పోలీసులకు సహకరించారు.గం 3లకు పార్టీ కార్యాలయానికి వచ్చేందుకు ఇంటి నుండి బయటకు రాగా రోడ్డు పైన సిఐలు ఎస్ఐలు సాయిబాబాను అడ్డుకున్నారు.దీంతో అక్కడికి వచ్చిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు పోలీసులకు తోపులాట జరిగింది. ఒకా నొక సందర్భంలో తెలుగుదేశంపార్టీ కార్యకర్తలకు, పోలీసులకు తోపులాట తారస్థాయికి చేరింది. పోలీసులపై కార్యకర్తలు నినాదాలు చేశారు.సంయమనం పాటించమని సాయిబాబా పార్టీ శ్రేణులకు సూచించారు.ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ ఉదయం నుండి ఇప్పటివరకు పోలీసులకు సహకరించానని,గం 4లకు కూడాబయటకు వెళ్ళనివ్వకుండా పోలీసులు అడ్డుకుంటున్నారని సాయిబాబా ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి అధికారం పోయినప్పటికీ పోలీసులు అదే పార్టీకి కొమ్ము కాస్తున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం లో దాడులు చేసిన పట్టించుకోని పోలీసులు మా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా మా పైనే జులుం చూపిస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వ సమయంలో వైసీపీ గూండాలు తాను గృహ నిర్బంధంలో ఉండగా దాడి చేసిన సందర్భంలో పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారని సాయిబాబా గుర్తు చేశారు.ఈరోజు నేను ఎవరి మీద దౌర్జన్యంగాని, గుండాయిజంగాని చేయలేదు అటువంటి నన్ను ఎందుకు గృహనిర్బంధం చేశారో చెప్పాలని ఆయన పోలీసు వారిని ప్రశ్నించారు.తనపై ఒక వ్యక్తి ఆరోపణ చేసిన దానిని రుజువు చేయించదలిశానే తప్ప,నేను ఎవరి మీద దౌర్జన్యానికి పూనుకోలేదని,కులాల మధ్య కుంపట్లు పెట్టలేదని అటువంటి నన్ను ఎందుకు గృహ నిర్బంధం చేశారని సాయిబాబా ప్రశ్నించారు. అనంతరం పార్టీ నాయకులు,విషయం తెలుసుకున్న పలువురు కార్యకర్తలు వెంటరాగా సాయిబాబా పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు.రేపల్లె డిఎస్పి మురళీకృష్ణ సూచనల మేర భట్టిప్రోలు గ్రామంలో పోలీసు వారి 30 యాక్ట్ అమలు జరిపారు.ఈ సందర్భంగా రేపల్లె సబ్ డివిజన్ పరిధిలోని పలువురు సిఐలు ఎస్సైలు 100 మంది సిబ్బంది బందోబస్తులో పాల్గొని రథం సెంటర్, తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద, సాయిబాబా గృహంవద్ద మరియు పలు ప్రాంతాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు భట్టిప్రోలు గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

**కందుకూరు పట్టణాన్ని**

# సుందరంగా తీర్చిదిద్దుతా





















**ముంపు ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం చూపిస్తా**
**త్వరలో కందుకూరు మున్సిపల్ ఎన్నికలు**
**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**
**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఇంటూరి**

**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 3**

కందుకూరు పట్టణాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి సుందరంగా తీర్చిదిద్దటమే లక్ష్యమని స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. కందుకూరు పట్టణంలో 1.26 కోట్ల పనులకు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శంకుస్థాపన చేసి క్లబ్ రోడ్డు దగ్గర శిలాఫలకం ఆవిష్కరణ చేశారు. క్లబ్ నుంచి ఆదిఆంధ్ర కాలనీ వరకు 16.65 లక్షలతో తారురోడ్డు నిర్మాణం, మధ్యలో వాగుపై 1.1 కోట్లతో బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ రోడ్డు అధ్వానంగా మారడంతో, ఈ ప్రాంత ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో ఎన్నికలకు ముందు స్వయంగా చూశాను. వర్షం కురిసినప్పుడు, ఈ చుట్టుపక్కల పొలాల్లో నీళ్లన్నీ వాగులోకి చేరటం వల్ల రాకపోకలకు ఇబ్బందిగా ఉండేది. అందుకే మొదటి ప్రాధాన్యతగా ఈ రోడ్డు పనులు చేపట్టడం జరిగింది. గత టిడిపి ప్రభుత్వంలోనే బ్రిడ్జికి నిధులు మంజూరైనా, వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంతో పనులు చేయలేదు అన్నారు.వర్షాలు కురిసినప్పుడు పట్టణంలో పలు కాలనీలు ముంపుకు గురవుతున్నాయి. వర్షపునీరు నిల్వ ఉండే 50 ప్రాంతాలను గుర్తించి, అక్కడ సమస్య తొలగిపోయేలా ప్రతిపాదనలు తయారు చేస్తున్నాం. మళ్లీ వర్షాలు కురిసే లోపే ఈ పనులన్నీ పూర్తి చేస్తాం. కందుకూరు పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం అని అన్నారు. త్వరలో మున్సిపాలిటీకి ఎన్నికలు జరగబోతున్నాయి. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కారం చేసి, పట్టణ ప్రజల మనసులు గెలుచుకుంటాం. కందుకూరు నియోజకవర్గ అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ సానుకూలంగా ఉన్నారని నాగేశ్వరరావు తెలిపారు. అదే ప్రాంతంలో రాళ్లవాగును ఎమ్మెల్యే పరిశీలించారు. వాగులో నీళ్లు క్రింది వైపుకు వెళ్లే అవకాశం లేదని, వర్షాకాలంలో వాగు పొంగి ఇళ్లలోకి నీళ్ళు వస్తున్నాయని స్థానికులు తెలపగా, నీరు అవుట్ ఫ్లో కోసం ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డికి ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, బిజెపి నాయకులు ఉన్నం భాస్కర్, పార్టీ నాయకులు వడ్లమూడి సురేష్, చదలవాడ కొండయ్య, నల్లూరి సుబ్బారావు, ముచ్చు శ్రీను, చిలకపాటి మధు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, వడ్డేళ్ల రవిచంద్ర, అల్లం వెంకటేశ్వర్లు, మహర్షి శ్రీను, చుండూరి శ్రీను, ముప్పవరపు వేణు, చంద్రశేఖర్ రాజు, కాకుమాని మాల్యాద్రి, ఇంకా పలువు నాయకులు పాల్గొన్నారు.









# ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

**ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ దాసరి హరిబాబు**

**పెన్ పవర్ పామూరు ఆగస్టు 3**

డబ్బా పాలు వద్దు తల్లిపాలు శిశువులకు శ్రేయస్కరం అని ప్రభుత్వ వైద్యాధికారి దాసరి హరిబాబు అన్నారు. శనివారం స్థానిక నుచ్చుపొద, తిరగలదీన్నె అంగన్వాడి కేంద్రం ఆవరణలో ఈనెల 1 తేదీ నుండి 7 తేదీ వరకు జరిగే ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు తల్లిపాల వల్ల ప్రయోజనాలు అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం తిట్లను అందించారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ దాసరి హరిబాబు మాట్లాడుతూ తల్లిపాలు శిశువులకు ఆరోగ్యం. తల్లిపాలు శిశువులకు అత్యంత సురక్షితం. శిశువులకు సంపూర్ణ పౌష్టికాహారం. బిడ్డకు ముఖ్యంగా తల్లిపాలు ఇవ్వాలి. అందువల్ల బిడ్డకు కావాల్సిన అన్ని పోషకాలూ–విటమిన్స్, మినరల్స్, ప్రోటీన్స్ లభిస్తాయి. పసిపిల్లలకు అవి ఎంతో శ్రేష్ఠమైనవి. తల్లి పాలు తాగితే పిల్లలు ఎంత బరువు ఉండాలో అంతే ఉంటారు. అధిక బరువు, అసలు బరువు లేకపోవడం వంటి సమస్యలు ఎక్కువగా రావు. తల్లిపాలు తాగుతూ పెరిగే పిల్లలకు భవిష్యత్తులో డయాబెటిస్, ఒబెసిటీ సమస్యలు రాకుండా ఉంటాయి. అందువల్ల ప్రతి తల్లీ, బిడ్డ పుట్టిన ఏడాదిన్నర పాటూ తన పాలు పట్టించడం ఎంతో మేలు. రోగనిరోధక శక్తి పెరుగుతుంది.సంపూర్ణ ఆరోగ్యంతో, చురుకుగా ఉంటారు.తల్లి బిడ్డల మధ్య అనుబంధం పెరుగుతుంది. బిడ్డకు పాలు ఇచ్చే తల్లి కూడా బలమైన ఆహారం తీసుకోవాలి. ఆమె ఒత్తిడి లేకుండా సంతోషంగా ఉన్నప్పుడే, బిడ్డకు సరైన పాలు ఇవ్వగలదు. అందువల్ల తల్లి పోషకాలు ఉండే ఆహారం తీసుకోవాలి డాక్టర్ దాసరి హరిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ దాసరి హరిబాబు, సుభాషిని ఏఎన్ఎం, సుబ్రహ్మణ్యం హెల్త్ అసిస్టెంట్, సుప్రజ ఎం ఎల్ హెచ్ పి, తిరుపతమ్మ, గురుదేవి, ఆశా వర్కర్, ఎం రమేష్, రాజమోహన్, అంగన్వాడీలు పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.









# పేదలకు ఉచిత వైద్యం అందుబాటులో ఉండాలి

## ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి పూర్ణిమ దేవి










**సింగరాయకొండ పెన్ పవర్, ఆగస్టు 3:**

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన ప్రజల ఆవాస ప్రాంతాల్లో వైద్య శిబిరాలతో పాటుగా వారి కొరకై ఉన్న హక్కులు, చట్టాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈరోజు సింగరాయకొండ పంచాయతీ పరిధి సుందర్ నగర్ గిరిజన కాలనీలో మండల న్యాయ సేవాధికార సంస్థ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి. పూర్ణిమా దేవి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్థికంగా సామాజికంగా వెనకబడినటువంటి గిరిజన ప్రాంతాల్లోని ప్రజలకు ఉచిత వైద్యం అందించాలని, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదేవిధంగా గిరిజనుల కొరకై ఉన్న హక్కులు, చట్టాల గురించి తెలుసుకొని,తమకై ఉన్న రాజ్యాంగపరమైన ఫలాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా సామాజికంగా ఎదగాలన్నారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. నిఖిల్ రెడ్డి గిరిజన చిన్నారులను ఉద్దేశించి మాట్లాడుతూ మధ్యలోనే బడి మానేయకుండా రిజర్వేషన్ ఉపయోగించుకొని,మంచిగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించాలన్నారు.అదే విధంగా మండల న్యాయ సేవాధికారి సంస్థ కందుకూరు వారు బడుగు బలహీన వర్గాల యొక్క సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఉచిత న్యాయం అందిస్తుందన్నారు. సభకు అధ్యక్షత వహించిన సీనియర్ న్యాయవాది సన్నెబోయిన శ్రీనివాసులు సుందర్ నగర్ గిరిజన కాలనీలో పునః ప్రారంభించిన పాఠశాలను ఈ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ హరి కోటేశ్వరరావు, బార్ అసోసియేషన్ కార్యదర్శి సంపత్, ఎంపీడీఓ నగేష్ కుమారి, డీటీ వెంకటేశ్వరరావు, ప్రభుత్వ వైద్యులు చైతన్య, సర్కిల్ ఇన్స్పెక్టర్ హజరత్తయ్య , సబ్ ఇన్స్పెక్టర్ శ్రీరామ్,న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు,న్యాయ వాదులు, అంగన్వాడి సిబ్బంది, ఆశా కార్యకర్తలు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సుబ్బారావు సహకారంతో తొలగిన చీకట్లు





**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఆగస్టు 3**

పట్టణంలోని గార్లపేట రహదారిలో మూడు ప్రభుత్వ హాస్టల్స్ ఒకే వీధిలో ఉన్నాయి. అయితే ఈమూడు హాస్టల్స్ వద్ద గత కొద్దిరోజులుగా వీధిలైట్లు పనిచేయకపోవడంతో విద్యార్థులు చీకటి పడితే తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సమస్యను టీడీపీ నేత కొబ్బరి బోండాల సుబ్బారావు దృష్టికి తీసుకుపోగా వెంటనే సుబ్బారావు శనివారం సంబంధిత అధికారులతో మాట్లాడి నూతన విద్యుత్ లైట్లను ఏర్పాటు చేయించడంతో హాస్టల్స్ విద్యార్థులకు చీకట్లు తొలగాయి. అదేవిధంగా పట్టణంలోని శివనగర్ కాలనీలో ప్రధాన డ్రైనేజీ కాలువలో వ్యర్థాలు పెద్ద ఎత్తున పేరుకుపోయి, తీవ్రదుర్గంధం వెదజల్లుతూ ఉండడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈసమస్యను కూడా సుబ్బారావు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెల్లి , అధికారుల సాయంతో జెసిబి యంత్రంతో డ్రైనేజీ కాలువలో వ్యర్థాలను తొలగించి మురుగునీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకున్నారు.

## అంకమ్మ కుటుంబానికి అండగా ఉంటాం

**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఆగస్ట్ 3**

కనిగిరి మండలం గురవాజీపేట పంచాయతీ వైసీపీ వార్డు సభ్యురాలు కుమ్మరికుంట అంకమ్మ మృతి పార్టీకి తీరని లోటు, అంకమ్మ కుటుంబానికి అండగా ఉంటామని కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. శనివారం కుమ్మరికుంట అంకమ్మ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.



అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, మృతికి సంతాపం తెలిపారు. దద్దాల నారాయణ యాదవ్ వెంట కనిగిరి జడ్పీటీసీ కస్తూరి రెడ్డి, ఎంపీటీసీ మాలకొండయ్య, వీరనాగిరెడ్డి, వంగపాడు సర్పంచ్ తిరుపతయ్య, కృష్ణాపురం సర్పంచ్ వెంకటరెడ్డి, జమ్మలమడుగు సర్పంచ్ కొండయ్య, రైతు అధ్యక్షులు సిద్ధారెడ్డి, వంగపాడు ఎక్స్ ఎంపీటీసీ పేతురు, వైసీపీ నాయకులు దాదిరెడ్డి మాలకొండారెడ్డి, గోబ్బిల్ల శ్రీను, రాజశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## తల్లి పాలు వారోత్సావాలు... మనందరి బాధ్యత

### సూపర్ వైజర్ శివలక్ష్మీ





**పుల్లల చెరువు పెన్ పవర్ ఆగస్టు 3**

తల్లిపాలు ఇచ్చేందుకు ప్రోత్సాహం మరియు బిడ్డ ఆరోగ్యకరమైన జీవితానికి సహకారం చేస్తుందని సూపర్ వైజర్ శివలక్మి అన్నారు. తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా శనివారం పుల్లలచెరువు మండలం బిరినేని పల్లి, ఐటివరం అంగన్వాడి కేంద్రలలో తల్లిపాలు వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. తల్లిపాల విశిష్టతను విశదీకరించి తదుపరి అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ శివలక్మీ మాట్లాడుతూ తల్లి ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా అని, పుట్టిన గంటలో పాలు తాగించడం వల్ల బిపి,షుగర్, గర్భాశయ క్యాన్సర్, రాకుండా ఉండుటయే కాకుండా మెదడు చురుకుగా ఉంటుందని అవగాహన కల్పించారు.తల్లిపాలు బిడ్డకు ఒకే ఒక జీవనాధారం అని గేదె మరియు డబ్బా పాలు కాకుండా తల్లిపాలు ఇచ్చి బిడ్డలకు ఆరోగ్యకరమైన ఆనందకరమైన జీవితాన్ని ఇవ్వండని అన్నారు.తల్లిపాలు అన్నింటికన్నా శ్రేయస్కరమని అన్నారు. ఆరు నెలల వరకు తల్లిపాలు తప్ప ఏ ఇతర ద్రవపదార్థాలు బిడ్డకు తాగించకూడదని ఆమె అన్నారు. బిడ్డకు పాలివ్వడం వలన తల్లీ బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని ఆమె అన్నారు. అదేవిధంగా తల్లికి రొమ్ము క్యాన్సర్ లాంటివి రావని ఆమె సూచించారు. ఈసందర్భంగా తల్లులకు న్యూట్రిషన్ కిట్లను వారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సూపర్ వైజర్ శివలక్ష్మి,ఎంఎల్ హెచ్ పి విజయధాత్రి, పంచాయతీ సెక్రటరీ పాండురంగ రావు, అంగన్వాడీ కార్యకర్తలు చైతన్య,మల్లీశ్వరి,లలితకుమారి,నాగలక్ష్మి,కృష్ణ కుమారి,లాలి బాయి, హెచ్ వి పిచ్చమ్మ, ఏఎన్ఎం సాయిదుర్గ,జయస్టిన్,సచివాలయ సిబ్బంది. అంగనవాడి కార్యకర్తలు, ఆయాలు, తల్లులు పాల్గొన్నారు.

## బాపట్ల వ్యవసాయ కళాశాల సేవలు ప్రశంసనీయం

### వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్ కావూరి రమణారెడ్డి

**చీరాల, ఆగస్టు 03,పెన్ పవర్**

కావూరి వారి పాలెంను దత్తత తీసుకొని, రైతులకు, పశు పోష కులకు, బాపట్ల వ్యవసాయ కళాశాల వారు అందజేస్తున్న సేవలు, చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రశంసనీయమ ని, వ్యవసాయ సలహా మండ లి మాజీ చైర్మన్ కావూరి రమ ణా రెడ్డి అన్నారు. చీరాల మం డలం కావూరి వారి పాలెం పంచాయతీలో, బాపట్ల వ్యవసాయ కళాశాలవారి ఆధ్వర్యంలో, నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. పశువులకు పరీక్షలు చేసి, మందులను ఉచితంగా అందజే శారు. వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ విజయ్ ప్రకాష్, అచ్యుతరాజు, సుశీల, వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్ కావూరి రమణారెడ్డి, మంచాల తారక్, ఆసోది ఏడుకొండలు రెడ్డి, మంచాల వెంకటేశ్వరరెడ్డి, దుడ్డు అంకమ్మరావు, చిన్న పి చ్చిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## కందుకూరు బాలుర పాఠశాల నుండి ఎన్ఎంఎంఎస్‌కు విద్యార్థుల ఎంపిక




**కందుకూరు పెన్ పవర్ ఆగష్టు 3**

జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుండి ఎన్ ఎం ఎం ఎస్ కు ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కందుకూరులో 2023- 24 విద్యా సంవత్సరములో 8వ తరగతి విద్యార్థులకు జరిగిన నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్ కు ముగ్గురు విద్యార్థులు కే జోయల్ సుధాకర్ , కేకేతన్, బి రామకృష్ణ ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు ఎం నరసింహమూర్తి తెలిపారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎం నరసింహమూర్తి మాట్లాడుతూ కందుకూరు బాలుర ఉన్నత పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు ఎన్ ఎం ఎంఎస్ కు ఎంపిక కావడం పాఠశాలకు పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు గర్వకారణమని అన్నారు. ఈ విద్యార్థులకు ప్రతి సంవత్సరము 12,000 రూపాయలు చొప్పున ఐదు సంవత్సరాలకు ఐదు సంవత్సరాలకు 60 వేల రూపాయలు లభిస్తుందని తెలిపారు. వీరికి తరఫీదునిచ్చిన ఉపాధ్యాయులు షేక్ సంధాని భాష ఎం రమణయ్య ఎస్ విప్రనారాయణ ఐ శ్రీనిధి పి బాపయ్య సరస్వతి పి మురళీకృష్ణ పి ప్రసాదరావు డి సుధాకర్ లను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు. సాధించిన ఎన్.ఎం.ఎం.ఎస్ సాధించిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుల వారి చేతుల మీదుగా మెరిట్ స్కాలర్షిప్ సర్టిఫికెట్ అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ తలపనేని శ్రీనివాసులు, ఎస్ మాధవరెడ్డి, వై మహల్యరావు, సిహెచ్ వెంకటేశ్వర్లు, జి వెంకటేశ్వరరావు, కే రాంబాబు, ఎస్డి జిలాని బాషా, ఎం వెంకట్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదుకి చీరాలలో విశేష స్పందన



**చీరాల, ఆగస్టు 03,పెన్ పవర్**

జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదుకి, చీరాలలో విశేష స్పందన లభిస్తుంది. జన సేన పార్టీ చీరాల నియోజకవర్గ క్రియాశీల సభ్యత్వ నమోదులో భాగంగా, చీరాల గడియార స్తం భం సెంటర్లో, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం ఐదో తేదీ వరకు కొనసాగుతుం దని, జనసేన నాయకులు తెలి పారు. క్రియాశీల సభ్యత్వం న మోదు చేయించుకునేవారు, ఈ అవకాశాన్ని వినియోగించుకో వాల్సిందిగా కోరారు. కార్యక్ర మంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరి శివరామ ప్రసాద్, చీరాల పట్టణ పార్టీ నా యకుడు అనుమకొండ కిషోర్, జనసేన సీనియర్ నాయకులు మామిడాల శ్రీనివాసరావు, గో కుల కిరణ్ బాబు, ఎరిచెర్ల అశో క్ కుమార్, శివతేజ తదితరు లు పాల్గొన్నారు.

## జిల్లా బిజెపి సమీక్ష సమావేశం



**కందుకూరు పెన్ పవర్, ఆగష్టు 3**

స్థానిక బాజపా పట్టణ శాఖ కార్యాలయంలో నియోజకవర్గ సమావేశము అసెంబ్లీ సమన్వయకర్త గట్టమనేని హరిబాబు అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా హాజరైన జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు సీపారెడ్డి వంశీధర్ రెడ్డి పాల్గొని రాష్ట్ర పార్టీ నిర్దేసించిన కార్యక్రమా లైన తల్లికి వందనం పేరు తో చెట్టు నాటే కార్యక్రమం, హర్ ఘర్ తిరంగా కార్యక్రమనిర్వహణ, ఆగష్టు 7వతేదీన చేనేత ఉత్పత్తులు కొనుగోలు ద్వారా ఆ రంగం అభివృద్ధి కృషి కై సలహాలు సూచనలు అందచేశారు. బలోపేతానికి ప్రణాళిక ఏర్పాటు చేసుకుని, బూతు కమిటీలను పటిష్ట పరచు కోవాలని, భర్తీ కానున్న నామినేటెడ్ పదవులలోబాజపా నాయకులు కార్యకర్తలకు కార్యకర్తలకు సముచిత న్యాయం చేయడంలో కృషి చేస్తానని తెలిపారు. ప్రధాన కార్య దర్శులు యరబోలు రాజేష్, యస్వంత్ సింగ్ ప్రభుత్వం ద్వారా అమలవుతున్న పథకాలను ప్రజలకు వివరించి వారిని పథకాలలో భాగస్వామ్యం చేసి పొం దులాగున కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పీవీ కృష్ణారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ జొన్నాదుల రాఘవయ్య, ఉన్నం భాస్కరరావు,కో -కన్వీనర్ జొన్నాదుల సురేష్, ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు వైకుంఠం, మండలాల అధ్యక్షులు వరప్రసాదరావు, సుధాకర్, డేవిడ్ కరుణ, ప్రధాన కార్యదర్శి మురళీధర్, ఉపాధ్యక్షులు మల్యాద్రి నాయుడు, బొర్రా కోటే శ్వరరావు, సీనియర్ నాయకులు మువ్వల భూషయ్య, చిన్ని పాండురంగయ్య, నవులూరి రాజేష్, నాగినేని ప్రసాదు, మట్లే ఏడుకొండలు, ఉలవపాడు రాము, ఉన్నపు చంద్రశేఖర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పలమనేరు సి.ఐ. చంద్రశేఖర్ తీరుపై తెలుగుదేశంపార్టీ నేతలఫైర్






**పలమనేరు ఆగస్టు 03, (పెన్ పవర్)**

పలమనేరు సిఐ చంద్రశేఖర్ తీరును నిరసిస్తూ పలమనేరు నియోజకవర్గం తెలుగు తమ్ముళ్లు పలమనేర్ అర్బన్ స్టేషన్ ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహించారు.ఇంటి నిర్మాణంకోసం ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఇసుకను తీసుకెళ్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసి ఇద్దరిని అదుపులోకి తీసుకోవడాన్ని నిరసిస్తూ ధర్నా చేశారు.పలమనేరు మండలం కూర్మాయి పంచాయితీ ముడి వారి పల్లికి చెందిన పెద్దబ్బ తన ఇంటి అవసరాల కోసం ఇసుక తరలిస్తుండగా సీఐ ట్రాక్టర్లను పట్టుకొని రూ. 30వేల లంచం డిమాండ్ చేశారని లంచం ఇవ్వనందుకు ట్రాక్టర్లను సీజ్ చేసి డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నారని ఆరోపించారు.గత ప్రభుత్వ హయాంలో అక్రమార్కులకు కొమ్ముకాసి కౌండిన్య నదిలో ఇసుక మొత్తం లూటి కావడానికి ఈ సీఐ కారణమని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ నేతల పట్ల ఆయన ప్రవర్తించే తీరు చాలా దారుణమని,ప్రతి పనికి లంచం డిమాండ్ చేస్తారని ధ్వజమెత్తారు. అవినీతికి పాల్పడే ఇలాంటి అధికారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని నినాదాలు చేస్తూ డిమాండ్ చేశారు. దాంతోపాటు సీజ్ చేసిన ట్రాక్టర్లతో పాటు అదుపులోకి తీసుకున్న డ్రైవర్లను విడిచిపెట్టాలని కోరారు. డి.ఎస్.పి వచ్చి న్యాయం చేసేంతవరకు కదిలేది లేదని భీష్మించుకు కూర్చున్నారు.ఇలా ఉండగా డి.ఎస్.పి అందుబాటులో లేకపోవడంతో గంగవరం సిఐలు సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళనకారులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అదుపులోకి తీసుకున్న ఇరువురిని పంపిస్తామని అయితే ట్రాక్టర్లు తహసిల్దార్ కి అప్పగించడం జరిగిందని విచారణ అనంతరం వాహనాలను అప్పగిస్తామన్నారు. దీనిపై ఆగ్రహించిన ఆందోళనకారులు జాతీయ రహదారిపై చేరుకుని రాస్తారోకో నిర్వహించారు. సిఐ పై చర్యలు తీసుకోవడంతో పాటు తమకు న్యాయం జరగనిదే వెళ్ళేది లేదంటు ఆందోళనను కొనసాగించారు. ఎట్టకేలకు పోలీసులు సర్ది చెప్పి డ్రైవర్లను అప్పగించి వాహనాలను కూడా పంపడం జరుగుతుందని హామీ ఇవ్వడంతో నిరసనకారులు ఆందోళనను విరమించారు. ఈ నిరసన కార్యక్రమంలో టిడిపి నాయకులు కిషోర్ గౌడ, సోమశేఖర్ గౌడు, నాగరాజు రెడ్డి , గ్యాస్ నాగరాజు, ఖాజా, బాలాజీ నాయుడు, జగదీష్ నాయుడు, సెల్వరాజ్,రాంచంద్ర నాయుడు, వెంకటమునిరెడ్డిలతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కందుకూరు తహసిల్దారుగా సయ్యద్ ఇక్బాల్

**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 3**

కందుకూరు తహసిల్దార్ గా సయ్యద్ ఇక్బాల్ ను నియమించారు. ఈయన తిరుపతి జిల్లా నుండి బదిలీపై కందుకూరు రానున్నారు. కందుకూరుకు ఎప్పటినుండో తహసిల్దార్లేక ఇంచార్జ తహసిల్దార్లే విధులు నిర్వహిస్తున్నారు. ఇక్బాల్ అయినా బాధ్యతలు చేపడతారా లేదా అని వేచి చూడాలి మరి.




## పత్తి పంట సాగు రైతులు గులాబీ పురుగు ఆశించకుండా అప్రమత్తంగా ఉండాలి

### వ్యవసాయ శాఖ అధికారి షేక్. మహమ్మద్





**పెన్ పవర్, కంభం ఆగస్టు 3**

పత్తి సాగు చేస్తున్న రైతులు గులాబీ పురుగు ఆశించకుండా అప్రమత్తంగా ఉండాలని అర్థవీడు వ్యవసాయ శాఖ అధికారి షేక్ మొహమ్మద్ తెలిపారు. అర్ధవీడు మండలంలో సుమారు 1200 ఎకరాలు పత్తి పంట సాగు చేస్తున్నారన్నారు. రైతులు గులాబీ రంగు పురుగు వలన తీవ్ర నష్టం వాటిల్లినట్లు తెలిపారు. పత్తి పంట ఒకే పొలంలో సాగు చేయకుండా పంట మార్పిడి చేయాలన్నారు. పెసర మినుము కొర్ర వంటి పంటలను అంతర్పంటలుగా సాగు చేయాలన్నారు. చేను చుట్టూ జొన్న మొక్కజొన్న పంటను నాలుగు వరుసలు వేయాలన్నారు. పత్తి పంటను పరిశీలించిన వెంటనే రైతులకు మందులు వాడే విధానం తెలియజేశారు. రైతులు అప్రమత్తంగా ఉండి వ్యవసాయ సూచనలు సలహాలు పొందాలని కోరారు.

# విద్యార్థులు ఇష్టపడి కష్టపడి చదవాలి

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు













**కందుకూరు పెన్ పవర్, ఆగష్టు 3**

విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు. పట్టణంలోని టీఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 430 మంది విద్యార్థులకు, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, బ్యాగ్ లను ఇంటూరి నాగేశ్వరరావు శనివారం పంపిణీ చేశారు. ముందుగా విద్యార్థినులు కోలాటంతో ఎమ్మెల్యేకి స్వాగతం పలకగా, ప్రిన్సిపాల్ ఓరుగంటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా, ఇష్టపడి చదివి తల్లిదండ్రులకు, కాలేజీకి గౌరవం పెంచేలా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. 2014-19 మధ్య టిడిపి ప్రభుత్వంలో విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందజేస్తే, జగన్ ప్రభుత్వంలో పూర్తిగా నిలిపివేశారని అన్నారు. అలాగే ఇంటర్మీడియట్ కాలేజీల్లో మధ్యాహ్న భోజనం పథకం కూడా ఆపివేశారని చెప్పారు. పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే దాదాపు 2 లక్షల మంది విద్యార్థులకు మంత్రి లోకేష్ మళ్లీ వస్తువులు అందిస్తున్నారని నాగేశ్వరరావు చెప్పారు. ఇకనుంచి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన మొదటి ముగ్గురు విద్యార్థులకు సొంతంగా నగదు బహుమతులను అందజేస్తానని విద్యార్థుల హర్షద్వానాల మధ్య ఎమ్మెల్యే ప్రకటించారు. కమ్యూనికేషన్ స్కిల్స్,టెక్నాలజీ పై అవగాహన పెంచుకోవాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా కాలేజీకి 4 ల్యాబ్ లు అవసరం ఉందని, మెయిన్ రోడ్డు నుంచి కాలేజీ వరకు సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని, ఇంకా పలు సమస్యలపై ప్రిన్సిపల్ ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేయగా, సమస్యలను మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు.కాగా, సమావేశంలో పాల్గొన్న పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు 15 ఫ్యాన్లు, పట్టణ ఉపాధ్యక్షుడు వడ్డేళ్ళ రవిచంద్ర 5 ఫ్యాన్లు, ఓగూరు నాయకుడు అల్లం వెంకటేశ్వర్లు కంప్యూటర్ ను కాలేజీకి ఉచితంగా అందజేస్తామని ప్రకటించగా వారిని ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఓరుగంటి వెంకటేశ్వరరావు, పిడి సుబ్బారావు, అధ్యాపకులు, పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరు శ్రీనివాసరావు, పార్టీ నాయకులు చిలకపాటి మధు, బెజవాడ ప్రసాద్, వడ్డేళ్ళ రవిచంద్ర, ముచ్చు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సెమినార్ పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు పెన్ పవర్, ఆగష్టు 3**

కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు టి.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలోని తెలుగు విభాగం వారు నిర్వహించిన అంతర్జాతీయ సెమినార్ కి సంబంధించిన 145 వ్యాసాలు కలిగిన పుస్తకాన్ని స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని తెలియచేసే విధంగా సెమినార్ నిర్వహించి అందులో సమర్పించిన పత్రాలను ఒక పుస్తక రూపంలో తీసుకురావడం అభినందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమం నిర్వహించిన టి.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవి కుమార్, తెలుగు అధ్యాపకులు డాక్టర్ కె. సుజాత , షేక్ షానాజ్ బేగం, టి . ఆర్.ఆర్.ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ ఓ.వెంకటేశ్వర్లు, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# దోమ పేను బంకపై రైతులకు సూచనలు

## వ్యవసాయాధికారి డి జవహ లాల్ నాయక్‌జ నివారించుకోవాలి





**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 2**

మండలం లోని చిన్న గుడిపాడు గ్రామం నందు ఖరీఫ్ లో సాగు చేసిన ప్రత్తి పంటను మండల వ్యవసాయ అధికారి, డి. జవహర్ లాల్ నాయక్ క్షేత్ర పర్యటన నిర్వహించడం జరిగింది.వ్యవసాయ అధికారి డి జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రత్తి పంట 30- 70 రోజులు పైరు ఉంది. ప్రత్తి పంట ను గమనించినట్లయితే పచ్చ దోమ మరియు పే ను బంక పైరు కు ఆశించి ఉన్నది. వీటి నివారణకు కు ఏ సిఫెట్ 75% - 1.5 గ్రాములు లేక ఇమి డా క్లో ప్రి డ్ 17.8 ఎస్ ఎల్ 0.4 ఎంఎల్ లేక తిఒమిత్తాక్సం 70% %ఇఐ% 0.2 గ్రాములు / లీటరు నీటికి కలిపి పిచికారీ చేసినట్లయితే పచ్చ దోమ, పేను బంక ని నివారించుకోవచ్చని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వి ఏ ఏ లు డి. హరిజన నాయక్, యం. రాజేంద్ర ప్రసాద్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ ఉద్యోగులకు తీపి కబురు

**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగష్టు 3**



మన రాష్ట్రంలోని సిపిఎస్ ఉద్యోగులు తన ఖాతాలో దాచుకున్న 25 శాతం పాక్షికపసంహరణ చేసుకోవడానికి కీలక ఆదేశాలను రాష్ట్ర ఖజానా సంచాలకులు విడుదల చేయడం జరిగిందని జిల్లా అధ్యక్షుడు గుర్రం మురళీమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3 దశలలో ఆన్లైన్ లో అప్లై చేసుకునే విధంగా మార్గదర్శకాలు శనివారం విడుదల చేసిందని,మొదటి దశలో సబ్స్క్రైబర్ ఆన్లైన్లో సెల్ఫ్ డిక్లరేషన్ ఫామ్,బ్యాంక్ జిరాక్స్ కాపీ,ప్రాన్ అప్లోడ్ చేసిన తరువాత ప్రింట్ తీసుకుని డి డి ఓ తో సంతకం చేసిన తర్వాత సంబంధిత ట్రెజరీలో సబ్మిట్ చేయాలని అన్నారు. మూడు సంవత్సరాలు సర్వీస్ పూర్తయిన ప్రతి సిపిఎస్ ఉద్యోగి పాక్షిక ఉపసంహారణ చేసుకోవడానికి అరుడని ఒకసారి పాక్షిక ఉపసంహారణ చేసిన తరువాత మరల ఐదు సంవత్సరాల తర్వాత మాత్రమే చేసుకుని అవకాశం ఉన్నదని ప్రతి సిపియస్ ఉద్యోగి మూడుసార్లు మాత్రమే ఉద్యోగంలో ఉండగా పాక్షిక ఉపసంహారణ చేయగలరని అన్నారు.

# సబ్సిడీ యంత్ర పరికరాలు తనిఖీ





**కందుకూరు పెన్ పవర్, ఆగష్టు 3**

మండలంలోని పాలూరు రైతు సేవా కేంద్రం లోని మహీధర రెడ్డి సి హెచ్ సి (కమ్యూనిటీ హైరింగ్ సెంటర్)సబ్సిడీ వ్యవసాయ యంత్ర పరికరాలు వివరాలు మండల వ్యవసాయాధికారి వి రాము పరిశీలించి తనిఖీ చేశారు. మొత్తం పూర్తి ఖరీదు రూ. 14,87,000 లక్షలకు గాను , గవర్నమెంట్ రాయితీ రూ. 4,73,400, గ్రూప్ సభ్యుల వాటా రూ 10,13,600 రెండు విడతలుగా రొటొవెటర్లు 6, 9చెక్కల గొర్రు 9, 2యం బి నాగలి 1, విత్తన ఎద గొర్రు 3, తైవాన్ స్ప్రెయర్లు 5, ట్రాక్టర్ బూమ్ స్ప్రేయర్ 1 మొత్తం 25 పరికరాలు 2020,2021-22 సం లో యంత్ర సేవా పథకం కింద పాలూరు,మదనగోపాల పురం,దొండపాడు గ్రామాలలో పంపిణీ చేయడం జరిగినది. శనివారం తనిఖీలో భాగంగా వి. రాము మదనగోపాల పురం,పాలూరు గ్రామాలలోని యంత్ర పరికరాలను కో కన్వీనర్ బుస్సరెడ్డి సుబ్బారెడ్డి,సభ్యులు గోసల శ్రీనివాసులు రెడ్డి వ్యవసాయ శాఖ యం పీ ఈ ఓ, సి హెచ్ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో 15 పరికరాలు తనిఖీ చేశారు , మిగిలిన పరికరాలు వ్యవసాయ పనుల నిమిత్తం పొలాల్లో ఉన్నట్లు గ్రూప్ సభ్యులు తెలిపారు, తదుపరి మండల వ్యవాయాధికారి,గ్రూపు సభ్యులకు నోటీసు ఇచ్చి, మిగిలిన పరికరాలను 3రోజుల వ్యవధిలో తనిఖీ నిమిత్తం రైతు సేవా కేంద్రంలో ఉంచాలని సూచించారు. అదే విధంగా మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలకు వర్తిస్తుందని, ఎట్టి పరిస్థితుల్లో పరికరాలను ఇతరులకు అమ్మకాలు జరిగినచో రెవెన్యూ చట్టం కింద తగు చర్యలు తీసుకోబడునని మండల వ్యవసాయాధికారి వి రాము హెచ్చరించారు.

# రేషన్ పంపిణీలో అవకతవకలు జరిగితే చర్యలు

## - మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఆగష్టు 3**

రేషన్ పంపిణీలో అవకతవకులు జరిగితే చర్యలు తప్పవని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. శనివారం పట్టణంలోని ఉప్పు రోడ్డులో మొబైల్ వాహనం ద్వారా సరఫరా అవుతున్న రేషన్ పంపిణీనీ కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా రేషన్ పంపిణీపై లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదలకు రేషన్ పంపిణీ చేస్తుందని, రేషన్ పంపిణీ చేసే ఎండియు ఆపరేటర్లు పారదర్శకంగా రేషన్ పంపిణీ చేయాలన్నారు. లబ్ధిదారులకు రేషన్ ఇవ్వకుండా వాటి బదులు నగదు ఇస్తున్నారని ఫిర్యాదులు వచ్చినా, పంపిణీలో అవకతవకలకు పాల్పడినా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి శాఖ పరమైన చర్యలు తీసుకునేలా చేస్తామని హెచ్చరించారు. ఎండియు ఆపరేటర్లు బాధ్యతతో పనిచేయాలని ఆయన సూచించారు.

# మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులకు డాక్టరేట్ డిగ్రీలు ప్రధానం

**పలమనేరు ఆగస్టు 03, (పెన్ పవర్)**





పలమనేరు మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగంలో పనిచేస్తున్న పి.అనిల్ కుమార్ అను అధ్యాపకునికి మరియు సైన్స్ విభాగంలో పనిచేస్తున్న ఏ.నవీన్ కుమార్ అను ఇద్దరు అధ్యాపకులకు తమిళనాడు రాష్ట్రం వేలూరు విట్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసినట్లు కళాశాల కరెస్పాన్డెంట్ రవీంద్ర బాబు తెలిపారు.నవీన్ కుమార్ గణిత శాస్త్రంలో ఇనిస్టిట్యూట్టనిక్ ఫుజ్య్ (గ్రాఫిక్స్ అనే అంశంపైన,అనీల్ కుమార్ ఈసీఈ విభాగంలో ఇన్వెస్టిగేషన్ ఆన్ సోమాటిక్ సెగ్మెంటేషన్ అనే అంశాలపై పరిశోధనలు చేసి సిద్ధాంత వ్యాసాలను సమర్పించినందుకు ఈ డిగ్రీలను ప్రధానం చేసినట్లు ఆయన తెలిపారు.ఇరువురు అధ్యాపకులకు డాక్టరేట్ డిగ్రీలు రావడం పట్ల కళాశాల కరెస్పాన్డెంట్ తో బాటు చైర్మన్ సునీల్,డైరెక్టర్ రాజేంద్రరెడ్డి మరియు అధ్యాపకులు అభినందించారు.

# ప్రతీ ఎకరాకు సాగునీరు, ప్రతీ ఇంటికి తాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**







**పెన్ పవర్,ఆగస్టు 3, అద్దంకి**

చివరి భూములలోని ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి ఇంటికి త్రాగునీరు అందించటమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శనివారం మండలంలోని ముప్పవరంలో ఉన్న మండల తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ప్రజలు,కార్యకర్తలు, నాయకులతో శనివారం మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమావేశమ య్యారు. ఈ సందర్భంగా పారదర్శకమైన పాలన అందించి ఈ రాష్ట్రాన్ని గాడిలో పెట్టడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. గ్రామాల్లో సుపరిపాలన అందించేందుకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు, ప్రజలు పలు సమస్యల్ని మంత్రి దృష్టికి తీసుకురావడంతో పరిష్కారం దిశగా సంభంధిత అధికారులతో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రం అప్పుల పాలు అయిపోయిందన్నారు.మౌలిక సదుపాయాలు కల్పించకుండా రుషికొండ ప్యాలెస్ లాంటి ఎవరికి ఉపయోగపడని నిర్మాణాలకు వందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఈ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారన్నారు. సాగర్ కాలువలు ద్వారా రైతులకు సాగునీరు అందించేందుకు ముఖ్యమంత్రితో కలిసి చర్చించి సాగర్ జలాలను విడుదల చేసేలా చర్యలు చేపడతామన్నారు. శ్రీశైలం జలాశయానికి వరద నీరు చేరటంతో విద్యుత్ ఉత్పత్తి ఆశాజనకంగా ఉందని తద్వారా రాష్ట్రంలోని రైతులకు వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ అందించేలా చర్యలు చేపడుతున్నామని మంత్రి రవికుమార్ అన్నారు. ప్రజాకాంక్షలకు అనుగుణంగా పనిచేసే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు యుద్ధ ప్రాతిపదికన సాగునీరు,తాగునీరు అందించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటున్నామని మంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి,జనసేన,బిజెపి నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోట్లూరులో వరి పంటను పరిశీలించిన ఏవో రవికుమార్



**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్ట్ 03**

మండలంలోని పోట్లూరు గ్రామంలో మహిళ కౌలురైతు వేసిన వరి పంటను. మండల వ్యవసాయ అధికారి బీ.రవి కుమార్ శనివారం పరిశీలించారు. రైతు సేవా కేంద్రం సందర్శన పొట్లూరులో భాగంగా కౌలు రైతు పులిపాటి పద్మ సాగుచేసిన వరి పంటను ఆయన పరీక్షించారు. అందులో బ్యాక్టీరియల్ ఎండు తెగులును ఆయన గుర్తించారు. ఈ సంధర్భంగా ఏవో మాట్లాడుతూ దీని నివారణకు స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్ తొంభై శాతం, టెట్రాసైలిన్ హైడ్రో క్లోరైడ్ పదిశాతం మందును పిచికారి చేసి నివారించుకోవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో పోట్లూరు గ్రామ ఉద్యాన సహాయకులు జి.వెంకట్రావు, కౌలు మహిళ రైతు పులిపాటి పద్మ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులను పరిశీలించిన ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు





**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 03**

మండల కేంద్రమైన గుడ్లూరులో రాజువారికుంటలో జరుగుతున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పనులను స్థానిక ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు శనివారం పరిశీలించారు. అక్కడ కూలీల మస్టర్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ పలు సూచనలు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులను కల్పించాలని, ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీల సంఖ్య పెంచాలని, కూలీల నమోదు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. కొలతల ప్రకారం పని వివరాలను పక్కాగా రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. పని ప్రదేశంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని కూలీలకు సూచించారు. అంతేకాకుండా కొలతల ప్రకారం పనులు చేసుకుని గరిష్ఠ వేతనాన్ని పొందేలా పనుల చేసుకోవాలని కూలీలకు తెలిపారు. పనుల్లేని కూలీలకు ఉపాధి హామీ పనులు ఎంతగానో తోడ్పాటు అందిస్తాయని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ వెంకటేశ్వరరావు ఈ సంధర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రామకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ మాగుంటతో యం.యల్ ఏ,బి.యన్ భేటీ

**పెన్ పవర్ ఒంగోలు ఆగస్టు 03**

శనివారం ఒంగోలు రామ్ నగర్ 2 లైన్ లో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు శ్రీ.మాగుంట శ్రీనివాసరెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన అల్పాహార విందులో సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్ పాల్గొన్నారు.జిల్లా, నియోజకవర్గం, అభివృద్ధిపై,పలు అంశాలు గురించి చర్చించుకున్నారు.ఎంపీ మాగుంట. శ్రీనివాసరెడ్డి, యం.యల్.ఏ,బి.యన్. విజయ్ కుమార్ అబిమానులు, కార్యకర్తలు శాలువాతో సత్కరించారు.



## న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో

# ఉచిత వైద్య శిబిరం






**కనిగిరి అర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఆగస్టు 3**

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని కాశిరెడ్డి కాలనిలో రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖ, స్వచ్ఛంద సంస్థల సహకారంతో గిరిజనులకు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, న్యాయమూర్తి కె. భరత్ చంద్ర మాట్లాడుతూ నల్సా పథకం ప్రొటెక్షన్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ట్రైబల్ రైట్స్ లో భాగంగా గిరిజన ప్రాంతాలలో పేదలకు వైద్య సేవలు అందించేందుకు వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నామని అన్నారు. దీర్ఘకాలిక, సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యులు అవగాహన కలిగించారు. అనంతరం వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరాన్ని డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డా. సృజన, కమ్యూనిటీ వైద్యశాల మెడికల్ సూపర్డెంట్ షేక్ అబ్దుల్ కాలం పరివేక్షించారు. వైద్యశిబిరంలో పలు వ్యాధులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. వైద్య నిపుణుల పర్యవేక్షణలో 248 మందికి వైద్య శిబిరంలో వైద్య సేవలు అందజేశారు. కార్యక్రమంలో కనిగిరి డిఎస్పి రత్నాకరం రామరాజు, మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నర్సారెడ్డి, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పాశం పిచ్చయ్య, న్యాయవాది షేక్ సుమైర్, వైద్యాధికారులు డా. ప్రియర్ష నందా, డా. ఫణి, డా. ఆయేషా, పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు ప్రవీణ్ కుమార్, జి.ఎస్ అండ్ జి.డి.కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ పి నవ కుమార్, ఐ.సి.డి.ఎస్ సూపరవైజర్ మల్లేశ్వరి, డిపిఎం ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు





**కావలి పెన్ పవర్ ఆగస్టు 3**

జనసేన పార్టీ అధ్యక్షులు మరియు ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లా అధ్యక్షులు వేములపాటి అజయ్ సూచన మేరకు కావలి బ్రిడ్జి సెంటర్లో శనివారం జనసేన వీర మహిళలు కందుల లక్ష్మీ మరియు కవిత ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు జిల్లా కోఆర్డినేటర్ వెంకటరత్నం యాదవ్, నెల్లూరు జిల్లా సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గురుకుల కిషోర్ మరియు జమీర్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 30 వేల పైచిలుకు జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యత్వాలు జరిగాయని, సోమవారం వరకు ఈ సభ్యత నమోదు కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు. నెల్లూరు జిల్లాలో 50వేల సభ్యత్వాలు చేయిస్తామని వారు తెలిపారు. జనసేన పార్టీలో సభ్యత్వాలు తీసుకోవడం వలన ప్రమాదంలో ప్రాణ నష్టం జరిగితే 5 లక్షల రూపాయలు ప్రమాద బీమా పూర్తిగాఅంగవైకల్ జరిగితే 5 లక్షల రూపాయల ప్రమాద బీమా పాక్షికంగా అంగవైకల్ జరిగినట్లయితే 2,50,000 వరకు బీమా ఉంటుందని ప్రమాదంలో గాయపడితే వైద్య ఖర్చుల నిమిత్తం 50 వేల రూపాయలు అందిస్తామని వారు తెలిపారు. ఈ క్రియాశీలక సభ్యత్వానికి అవసరమైనవి ఆధార్, కార్డ్ నామిని ఆధార్ ,కార్డ్ పాస్పోర్ట్ సైజ్ ఫోటో, సెల్ నెంబర్ ,500 రూపాయలు రుసుము చెల్లించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మహిళలు ఇందిరా, శశికళ, హసీనా, జనసేన జిల్లా నాయకులు సమన వెంకటసుబ్బయ్య పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షులు శ్రీనాథ్ సీనియర్ నాయకులు గుంటుపల్లి కిష్టయ్య, తోకల వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరావు, నాని, కొండయ్య సుభాని ,అహ్మద్ జ్యోతి,భవాని తదితరులు పాల్గొన్నారు.

## మా ఊరుకి బస్సు వేయించండి

**హామీ ఇచ్చిన యం.యల్.ఏ,బి.యన్**



**పెన్ పవర్ ఒంగోలు ఆగస్టు 3**

శనివారం ఒంగోలు మంగమూరు రోడ్డులో సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్ ని ఏలూరివారి పాలెం, కొనగానివారిపాలెం, పి.గుడిపాడు గ్రామస్తులు. కలిసి మా గ్రామాలకు బస్సు రాకపోవటం వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యేకి తెలియజేసారు.ఈ గ్రామాల మీదగా బస్సును ఏర్పాటు చేసేలా చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే బి.యన్.విజయ్ కుమార్ కి వినతి పత్రం అందచేశారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి ఈ గ్రామాలకు త్వరలోనే బస్సు ఏర్పాటు చేపిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గోగినేని రాజ,నాదెండ్ల ఆంజనేయులు, సుబ్బారావు, శ్రీనివాసరావు,సాహితి, తదితర గ్రామ నాయకులు కలిశారు.

## కొమరోలు విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఏర్పడిన సాంకేతిక లోపం

**నిలిచిపోయిన విద్యుత్ సరఫరా**

**ఇబ్బందులు పడిన వినియోగదారులు**

**ఒంగోలు నుంచి సాంకేతి సిబ్బందిని పిలిపించి**

**మరమ్మతులు చేయించిన మండల విద్యుత్ శాఖ అధికారి.**

**విద్యుత్ సరఫరా పునరుద్ధరణతో ఊరట చెందిన**

**వినియోగదారులు**




**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 3**

కొమరోలు లోని విద్యుత్ సబ్స్టేషన్ లో శనివారం ఉదయం సాంకేతిక లోపం ఏర్పడింది. దీనితో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగి వినియోగదారులు ఇబ్బందులు పడ్డారు. కొమరోలు లోని విద్యుసబ్ స్టేషన్లోని సి.టి శనివారం ఉదయం 9 గంటల సమయంలో ఫెయిల్ అయిందని దీనితో తమ సిబ్బంది డైరెక్ట్ చేసి విద్యుత్తు సరఫరాను కొనసాగించారని ఏ ఈ శ్రీనివాసులు తెలిపారు. అయితే సిటీ ఫెయిల్ అయిన విషయాన్ని ఒంగోలులోని విద్యుత్ శాఖ జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ కార్యాలయానికి సమాచారం అందించారు .దీంతో ఒంగోలు నుంచి సాంకేతిక సిబ్బంది శనివారం మధ్యాహ్నం కొమరోలు చేరుకుని కొత్త సిటీ ఏర్పాటు చర్యలు తీసుకున్నారు. ఆ కారణంగా మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 5:50 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది .దీనితో విద్యుత్ వినియోగదారులు అసౌకర్యానికి, ఇబ్బందులకు గురయ్యారు. ఎట్టకేలకు నూతన సిటీ ఏర్పాటు చేసి సాయంత్రం 5:50 గంటలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడంతో వినియోగదారులు ఊరట చెందారు.

## మాలకొండకు తగ్గిన ఆదాయం 6.94 లక్షలు

**వలేటివారిపాలెం పెన్ పవర్ ఆగస్టు 3**

అయ్యవారిపల్లి పంచాయతీలోని మాలకొండ లో వెలిసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నృసింహస్వామి వారికి శనివారం భక్తుల నుండి వివిధ రూపాల ద్వారా రూ 6,94,971 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కేబి శ్రీనివాసరావు తెలిపారు. 1,526మంది భక్తులు స్వామి వారిని ప్రత్యేక దర్శనం ద్వారా దర్శించుకున్నారు . లడ్డు ప్రసాదం ద్వారా 1,68,040 రూపాయలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఆలయ అర్చకులు గౌరి శంకర్, నృసింహ చార్యులు స్వామివారిని అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళి పెన్షన్ పంపిణీ చేసిన రెడ్డిచర్ల వీఆర్వో ఓబుళపతి

**అనారోగ్యంతో నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న రెడ్డి చర్ల ఎస్సీ కాలనీ నివాసి సూరె పెద్ద వెంకటయ్య**

**అక్కడే ఉన్న పెద్ద వెంకటయ్య భార్య రోజమ్మకు కూడ అభయాస్త పథకం కింద 500 రూపాయల పెన్షన్ అందజేత**

**పెన్షన్ పంపిణీ ఆలస్యం కావడంతో ప్రత్యేక వాహనంలో నంద్యాలకు వెళ్లిన వీఆర్వో ఓబులపతి**

**ధన్యవాదాలు తెలిపిన లబ్ధిదారులు -రెడ్డిచర్ల వీఆర్వో ఓబుల పతిని అభినందించిన తాసిల్దార్ మల్లికార్జునరావు, కార్యాలయ సిబ్బంది**

**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 3**

కొమరోలు మండలం రెడ్డిచర్ల గ్రామానికి చెందిన సామాజిక పెన్షన్ లబ్ధిదారుడు సూరే పెద్ద వెంకటయ్య నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లుగా ఆలస్యంగా సమాచారం అందుకున్న రెడ్డి చర్ల విఆర్ఓ కొంకాల ఓబులపతి శుక్రవారం రాత్రి నంద్యాలకు వెళ్లి పెద్ద వెంకటయ్యకు వృద్ధాప్యపు పెన్షన్, అతని భార్య రోజమ్మకు అభయాస్త పథకం పెన్షన్ పంపిణీ చేశారు. సామాజిక పెన్షన్లు పంపిణీ కార్యక్రమాలను జూలై మాసం నుంచి గ్రామ సచివాలయ సిబ్బంది నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆగస్టు నెల సంబంధించిన పెన్షన్లు పంపిణీ కొమరోలు మండలంలో ఈ నెల 1వ తేదీ ముమ్మరంగా సాగింది .దాదాపు 98 శాతం మందికి అదే రోజు పెన్షన్లు పంపిణీ చేశారు . అందుబాటులో లేకుండా సమీప గ్రామాలలో ఉంటున్న లబ్ధిదారులకు రెండవ రోజు కూడా కొందరికి పెన్షన్లు పంపిణీ చేశారు. అయితే అందుబాటులో లేకుండా దూర ప్రాంతాలలో ఉంటున్న సామాజిక పెన్షన్ లబ్ధిదారుల కొరకు వారి



వివరాలను సేకరించారు .అందులో భాగంగా రెడ్డి చర్ల గ్రామానికి చెందిన ఎస్సీ పాలెం లో పెన్షన్లు పంపిణీ చేస్తున్న వీఆర్వో ఓబుల్ పతికి ఎస్సీ పాలెం నకు చెందిన 70 సంవత్సరాల వయస్సు గల వృద్ధుడు సూరే పెద్ద వెంకటయ్య అనారోగ్య కారణంగా నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లుగా రెడ్డిచర్ల విఆర్ఓ కొంకాల ఓబులపతి గుర్తించాడు. ఆ మేరకు రెండవ తేదీ రాత్రి ప్రత్యేక వాహనం అద్దెకు తీసుకుని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నాడు. అక్కడ చికిత్స పొందుతున్న సూరే పెద్ద వెంకటయ్య కు వృద్ధాప్య పెన్షన్ కింద నాలుగు వేల రూపాయలు పంపిణీ చేయగా, అక్కడే ఉన్న పెద్ద వెంకటయ్య భార్య రోజమ్మ కు అభయాస్తం పథకం కింద 500 రూపాయలను ఆమెకు పంపిణీ చేశారు. తాము నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో ఉంటున్నామనే సమాచారాన్ని తెలుసుకొని తమ వద్దకు వచ్చి సామాజిక పెన్షన్లను పంపిణీ చేసిన వీఆర్వో ఓబుల పతి కి పెద్ద వెంకటయ్య అతని భార్య రోజమ్మ ధన్యవాదాలు తెలిపారు. కాగా సామాజిక పెన్షన్ లబ్ధిదారులు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లుగా సమాచారం అందుకొని ప్రత్యేక అద్దె వాహనం తీసుకుని శుక్రవారం రాత్రి నంద్యాలకు వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేసిన వీఆర్వో ఓబులపతిని కొమరోలు తాసిల్దార్ మల్లికార్జున నాయుడు, డిప్యూటీ తాసిల్దార్ షేక్ సలీం, జూనియర్ అసిస్టెంట్లుపెద్ద దేవా నాయక్, రంగనాయకులు, కార్యాలయ సిబ్బంది వీఆర్వోలు అభినందించారు.

# ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

**దొనకొండ ,పెన్ పవర్ ఆగస్టు 3**

నరసింహ నాయుని పాలెం పెద్దన పాలెం, గంగదేపల్లి, ఆరవల్లిపాడు, చందవరం దేశిరెడ్డిపల్లి లోని అంగన్వాడి కేంద్రం నందు ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు ప్రోగ్రామ్ ని జరిపించడం జరిగింది. ఇందులో భాగంగా బిడ్డకి మరియు తల్లి కి ఏ రకమయిన ఉపయోగాలు వున్నాయో వివరించడం జరిగింది. ప్రతి సంవత్సరం చిన్నపిల్లలకు తల్లి పాల వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని ప్రపంచ దేశాలు నిర్ణయించాయి. ఆగస్ట్ మొదటి వారాన్ని బ్రెస్ట్ ఫీడింగ్ వీక్ గా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తల్లీ, బిడ్డ మధ్య అనుబంధాన్ని పెంచేవి తల్లి పాలు. పోషకాహారం పిల్లలకు చాలా మంచిది. తల్లి పాలు వాళ్లకు సమతుల్య పోషకాలు అందిస్తాయి. కావాల్సిన విటమిన్స్, ప్రోటీన్స్, ఫ్యాట్ వంటివి తల్లిపాల వల్లే పిల్లలకు లభిస్తాయి. తల్లిపాలు శిశువులకు ఆరోగ్యం. తల్లిపాలు శిశువుకు అత్యంత సురక్షితం. శిశువుకు సంపూర్ణ పౌష్టికాహారం. బిడ్డకు ముఖ్యంగా తల్లిపాలు ఇవ్వాలి. అందువల్ల బిడ్డకు కావాల్సిన అన్ని పోషకాలూ-విటమిన్స్, మినరల్స్, ప్రోటీన్స్ లభిస్తాయి. పసిపిల్లలకు అవి ఎంతో శ్రేష్ఠమైనవి. తల్లి పాలు తాగితే పిల్లలు ఎంత బరువు ఉండాలో అంతే ఉంటారు. అధిక బరువు, అసలు బరువు లేకపోవడం వంటి సమస్యలు ఎక్కువగా రావు. తల్లిపాలు తాగుతూ పెరిగే పిల్లలకు భవిష్యత్తులో డయాబెటిస్, ఒబెసిటీ సమస్యలు రాకుండా ఉంటాయి.



అందువల్ల ప్రతి తల్లీ, బిడ్డ పుట్టిన ఏడాదిన్నర పాటూ తన పాలు పట్టించడం ఎంతో మేలు. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. సంపూర్ణ ఆరోగ్యంతో, చురుకుగా ఉంటారు. తల్లి బిడ్డల మధ్య అనుబంధం పెరుగుతుంది. బిడ్డకు పాలు ఇచ్చే తల్లి కూడా బలమైన ఆహారం తీసుకోవాలి. ఆమె ఒత్తిడి లేకుండా సంతోషంగా ఉన్నప్పుడే, బిడ్డకు సరైన పాలు ఇవ్వగలదు. అందువల్ల తల్లి పోషకాలు ఉండే ఆహారం తీసుకోవాలి. బిడ్డకు పాలు ఇవ్వటం ద్వారా తల్లి ఆరోగ్యానికి చాలా




మంచిది. బ్రెస్ట్ క్యాన్సర్ వంటి ఇతర వ్యాధులు రాకుండా చేస్తుంది. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ విన్యాసమ్మ, సిహెచ్ఓ పవన్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుభాషిని, ఏఎన్ఎంలు కృష్ణ కుమారి , మార్గరెట్ చందవరం, ఏ డబ్ల్యూ సి వర్కర్స్ శేషమ్మ , డి వెంకట్ లక్ష్మి చందవరం,, నాగమణి ఆరవల్లిపాడు,పెద్దన్నపాలెం తనూజ, ఆశ వర్కర్లు డి రాజేశ్వరి ఎన్ దీప ఆయా తిరుపతమ్మ,వరలక్ష్మి , గర్భవంతలు బాలింతలు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# పొదిలిలో వ్యక్తి అనుమానస్పద మృతి



**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 3**

పొదిలిలో శనివారం నాడు ఒక వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందారు పట్టణంలోని పిఎన్ఆర్ కాలనీకి చెందిన చల్లా వెంకట నరేంద్రబాబు అనే 47ల వ్యక్తి తన తల్లిదండ్రుల ఇంట్లో అనుమానాస్పదంగా మృతి చెందారు ఈ సమాచారం తెలుసుకున్న పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ డి మల్లికార్జున రావు, ఎస్ ఐ జి కోటయ్యలు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు అలాగే శివ పరీక్ష నిమిత్తం నరేంద్రబాబు మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ సంఘటనపై అనుమానస్పద మృతి క్రింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పొదిలి ఎస్ ఐ కోటయ్య తెలిపారు.

# అంకమ్మ కుటుంబానికి అండగా ఉంటాం





**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఆగస్ట్ 3**

కనిగిరి మండలం గురవాజీపేట పంచాయతీ వైసీపీ వార్డు సభ్యురాలు కుమ్మరికుంట అంకమ్మ మృతి పార్టీకి తీరని లోటు, అంకమ్మ కుటుంబానికి అండగా ఉంటామని కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. శనివారం కుమ్మరికుంట అంకమ్మ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, మృతికి సంతాపం తెలిపారు. దద్దాల నారాయణ యాదవ్ వెంట కనిగిరి జడ్పీటీసీ కస్తూరి రెడ్డి, ఎంపీటీసీ మాలకొండయ్య, వీరనాగిరెడ్డి, వంగపాడు సర్పంచ్ తిరుపతయ్య, కృష్ణాపురం సర్పంచ్ వెంకటరెడ్డి, జమ్మలమడుగు సర్పంచ్ కొండయ్య, రైతు అధ్యక్షులు సిద్ధారెడ్డి, వంగపాడు ఎక్స్ ఎంపీటీసీ పేతురు, వైసీపీ నాయకులు దాదిరెడ్డి మాలకొండారెడ్డి, గోబ్బిల్ల శ్రీను, రాజశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఉన్నత విద్యకు పట్టభద్రుల సంఘ సహకారం



**వేటపాలెం, ఆగస్టు 03,పెన్ పవర్**

బరోడాలో పెరోల్ యూనివర్సిటీలో, ఇంజనీరింగ్ మూడో సంవత్సరం చదువుతు న్న తన కుమారుని, ఉన్నత విద్యకు సహకారం అందించా లని, ఒంగోలు వాసి కోరగా, పట్టభద్రుల సంఘం వారు వెంటనే స్పందించారు. పట్ట భద్రుల సంఘం ఆధ్వర్యంలో, పాదర్తి రాజ మహేష్ ఉన్నత చదువుకు తోడ్పాటుగా, రు. 5వేల రూపాయల చెక్కును మహేష్ తండ్రికి అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్య క్షులు ప్రత్తి వెంకటసుబ్బారావు మాట్లాడుతూ, సంఘ సహకా రం కోరిన వారికి, ఎంతో కొంత సహాయం చేయాలనే తలంపు కలిగి, సంఘం సభ్యుల తోడ్పా టుతో ఉన్నత చదువులకు స హకారం అందిస్తున్నామన్నారు. అదే విధంగా జాండ్రపేట లోని బి.వి. అండ్ బి.ఎన్. ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపా ధ్యాయుల వినతి మేరకు, ఆ పాఠశాలకు 10 కుర్చీలు కూడా అందజేశామని, సంఘం ఏర్పా టు చేస్తున్న సాంస్కృతిక కళా వేదిక నిర్మాణము పూర్తి అవు తుందని, దానిని కూడా త్వర లో ప్రారంభించుకోవడం జరు గుతుందని తెలిపారు. కార్యక్ర మంలో సంఘం సహాయ కార్య దర్శి చుండూరి నాగాంజనేయు లు, సంఘం సభ్యులు రావి మస్తాన్ రెడ్డి, గుగ్గిలం శ్రీహరి, పాదర్తి కృష్ణమూర్తి, పూల శ్రీని వాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన శాసనసభ్యులు కావ్య





**కావలి పెన్ పవర్ ఆగస్టు 3**

కావలి పట్టణంలో ఏరియా వైద్యశాలను శనివారంకావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి అకస్మికంగా తనిఖీ చేశారు. కావలికి తల మానికంగా వైద్యశాలను తీర్చే దిద్దుతామని తెలిపారు. అనుభవం కలిగిన వైద్యులు సిబ్బంది ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో అందిస్తున్న సేవలు భేష్ అని కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. అనంతరం వైద్యశాలలోని అన్ని విభాగాల గదులను పరిసరాలను పరిశీలించారు. వైద్యశాల పరిసరాలతో సహా పరిశుభ్రంగా ఉండాలని తెలిపారు. డాక్టర్లకు సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు. అనంతరం వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ, దాదాపు 900 మంది రోగులు ప్రతిరోజు వైద్యశాలకు వస్తుంటారని వారి కి వైద్యశాలపై నమ్మకం ఉంచే విధంగా సిబ్బంది పనితీరు ఉండాలని ఏరియా వైద్యశాలలో పలు సమస్యలు మా దృష్టికి వచ్చాయని అన్నిటిని త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. వైద్యశాలకు అవసరమైన అత్యధిక వైద్య పరికరాలు కొనుగోలుకు కృషి చేస్తామని తెలిపారు. కావలికి తల మానికంగా ఏరియా వైద్యశాలను తీర్చిదిద్దుతామని చిన్నచిన్న సమస్యలను పెద్దవిగా చేసి చూపుతూ వైద్యుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా ఎవరు ప్రవర్తించవద్దని తెలిపారు. నిత్యం సేవ చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్న డాక్టర్లపై దుష్ప్రచారం చేయవద్దని ఎలాంటి సమస్య వచ్చినా వైద్య సిబ్బందికి అన్ని విధాలుగా అండగా ఉంటానని వారికి హామీ ఇచ్చారు వైద్యశాలపై అభివృద్ధి కమిటీ పరిరక్షణ ఉంటుందని వైద్యశాలలో ఏమైనా సమస్యలు ఉంటే అభివృద్ధి కమిటీకి తెలపవచ్చని డాక్టర్లు దైవంతో సమానమని దేవుని తర్వాత దండం పెట్టేది డాక్టర్లకే అని నమ్మకాన్ని వమ్ము కాకుండా రోగులకు భరోసాను ధైర్యాన్ని కల్పించాలని శాసనసభ్యులు డాక్టర్లను కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సూపర్డెంట్ పి. పద్మావతి ఆర్.ఎం. ఓ. జి .ప్రమీల నర్సింగ్ సూపర్డెంట్ ప్రసూన, అభివృద్ధి కమిటీ సభ్యులు చవల రామకృష్ణ, పబ్బా సాయి విట్టల్, ఏటూరి శివకుమార్, ఆత్మకూరి నాగలక్ష్మి, డాక్టర్ బెజవాడ రవికుమార్, ఐఎంఏ కావలి అధ్యక్షులు డాక్టర్. సుబ్బారావు మాజీ మున్సిపల్ చైర్మన్ పోతుగంటి అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

# నాగులుప్పలపాడులో కలెక్టర్ తమీమ్ అన్సారియా పర్యటన

**ఒంగోలు పెన్ పవర్ ఆగస్టు 3**

మండలంలో శనివారం జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎ.తమీమ్ అన్సారియా విస్తృతంగా పర్యటించారు. ముందుగా మండల పరిధిలో మద్దిరాలపాడు గ్రామాన్ని ఆమె సందర్శించి జామ, సీతాఫలం పంటను సాగుచేస్తున్న శ్రీ కాటా శేషయ్య, శ్రీమతి భైరపు రమాదేవి లకు సంబంధించిన పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఉద్యాన పంట సాగుకు సంబందించి 2018-19 సంవత్సరంలో డ్రిప్ ఇరిగేషన్ స్కీమ్ కింద యూనిట్ ఖరీదు 61 వేల711 రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయగా, అందులో సబ్సిడీ కింద 46 వేల 108 రూపాయలు పోను రైతు వాటాగా 15 వేల 603 రూపాయలు చెల్లించడం జరిగిందని, ఎపిఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ రమణ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్రీ గోపీచంద్, జిల్లా కలెక్టర్ కు వివరించారు. జిల్లాలో ఉద్యాన పంటలను మరింతగా ప్రోత్సహించడంతో పాటు ఆర్గానిక్ పంటను కూడా ప్రోత్సహించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఉద్యాన శాఖ, ఎపిఎంఐపి అధికారులను ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడలోని పశు ఉత్పత్తి క్షేత్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా పశు ఉత్పత్తి క్షేత్రంలో ఒంగోలు జాతి ఆవుల ఉత్పత్తికి తీసుకుంటున్న చర్యలు,వాటి సంరక్షణకు తీసుకుం



టున్న చర్యల గురించి ఉప సంచాలకులు శ్రీ రవి కుమార్, జిల్లా కలెక్టర్ కు వివరించారు.పశు క్షేత్రంలో విభాగాల వారిగా పశు సంరక్షణకు చేప డుతున్న పనులను, పశు గ్రాసాభివృద్ధి సాగును జిల్లా కలెక్టర్ పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పశు ఉత్పత్తి క్షేత్రంలో పశు ఉత్పత్తికి తీసుకుంటున్న చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ కు వివరించారు. కలెక్టర్ వెంట పశు సంవర్ధక శాఖ జేడి శ్రీమతి బేబి రాణి,పశు క్షేత్ర వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన ప్రతిబిడ్డకు మొదటి ఆహారం తల్లిపాలు

**సూపర్వైజర్ కామేశ్వరి**

**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 03**

పుట్టిన ప్రతి బిడ్డకు మొదటి ఆహారం తల్లిపాలు మాత్రమేనని ఐసీడీఎస్ తెట్టు సెక్టార్ సూపర్వైజర్ కె.కామేశ్వరి అన్నారు. మండలం పరిధిలోని మోచర్ల సచివాలయము పరిధిలో తెట్టు అంగన్వాడీ కేంద్రం నందు తల్లిపాల వారోత్సవాలు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన గర్భవతులకు, బాలింతలకు ఇతర తల్లులుకు తల్లిపాల ప్రాముఖ్యతను గురించి సూపర్వైజర్ తెలియజేశారు. తల్లిపాలు తెస్తుంది. తల్లిపాలు బిడ్డకు ఒకే ఒక జీవనాధారం అని, మరే ఇతరపాలు తల్లిపాలకు సరిరావన్నారు. కాబట్టి తల్లిపాలను తక్కువగా చూడవద్దని, బిడ్డలకు ఆరోగ్యకరమైన ఆనంద కరమైన జీవితాన్ని తల్లిపాల ద్వారా ఇవ్వండని,





ప్రతి బిడ్డకూ తల్లిపాలు అందేలా చెయడమే మన సంకల్పం అని ఆమె అన్నారు. పుట్టిన గంటలోపు తల్లిపాలు ఇప్పించాలని, 6 నెలలు వరకు తల్లిపాలు మాత్రమే శిశువుకు సంపూర్ణ ఆరోగ్యమని అన్నారు., తల్లిపాలు త్రాగడం వలన శిశువును న్యుమోనియా మరి యు అతిసార వ్యాధినుండి కాపాడవచ్చునన్నారు. తల్లిపా లు పిల్లలు మేధస్సును మెరు గుపరచడంతో పాటు, అధిక రక్తపోటు, మధు మేహం మరియు స్థూలకా యం వచ్చే ఆవకాశాలను తగ్గిస్తుందని సూపర్వైజర్ కామేశ్వరి తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఎం.ప్రపన్న, కె.అనురాధ, సిహెచ్.వరలక్ష్మీ, ఏ. కొండమ్మ ఆశావర్కర్ తదితరులు హాజరయ్యారు.

# పొదిలిలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు3**

పొదిలిలో శనివారం నాడు తల్లిపాల వారోత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించారు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఎంతో అట్టహాసంగా జరిపారు పట్టణంలోని నేతపాలెం లో గల ప్రాథమిక పాఠశాలతో పాటు, దాసరి వీధి లోని అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తల సంఘం నాయకురాలు శోభారాణి, పద్మ, షమ్మీ, వైద్య ఆరోగ్యశాఖ సూపర్వైజర్ తో పాటు ఆశా వర్కర్లు అంగన్వాడి కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మండల తహసిల్దారును సత్కరించిన రేషన్ డీలర్లు



**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు3**

భట్టిప్రోలు మండలానికి నూతనంగా విచ్చేసిన తహసిల్దారు ఎం శ్రీనివాసరావు ను మండల రేషన్ డీలర్ల అధ్యక్షుడు కుక్కల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన భట్టిప్రోలు మండల రేషన్ డీలర్ల అసోసియేషన్ సభ్యులు.తహసిల్దార్ ను దుశ్యాలువలతో సత్కరించి,పూల బొకేలు అందించారు. తొలుత డీలర్లు తహ సిల్దా కు పరిచయం చేసుకున్నారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం సౌకదారుల దుకాణాల ద్వారా ప్రజలకు రాయితీపై సరుకులు అందజేస్తున్నదని తెలిపారు. వీటితోపాటు ప్రభుత్వం అమలుపచ్చే సంక్షేమ పథకాలు కూడా ప్రజలకు చేరే విధంగా డీలర్ల అసోసియేషన్ సభ్యులు సర్వస్వపాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కుక్కల వెంకటేశ్వరావు,సంఘ సెక్రటరీ నందిపాముల ఆనందరావు,కోశాధికారి పొలన వెంకట రమణ,మరియు డీలర్లు రాంప్రసాద్,రాంబాబు,కొనేటిపురం వెంకటేశ్వరావు,శేఖర్,సత్యనారాయణ,నరసింహారావు,కరుణామయుడు,యే సు పాదం,నీలా అర్జునరావు,ప్రకాష్ నాయక్,రామచంద్రరావు,డేవిడ్ రాజ్,రాము,వీరేష్,పొట్టేటి నాగేశ్వరరావు,వివి నరసింహారావు, సుబ్బారావు, ఎస్ ఎల్ నారాయణ,నాంచారయ్య,మురాల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గోశాల గోవుల ఆహార నిమిత్తం రూ.11,116/-లు అందజేత

**చీరాల, ఆగస్టు 03,పెన్ పవర్**


చీరాల ఎన్.ఆర్.అండ్ పి.ఎం. హైస్కూల్ వాకర్స్ అసోసియే షన్ ఆధ్వర్యంలో, నిరంతరం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమా లలో భాగంగా, వాకర్స్ అసోసి యేషన్ సభ్యులు వేమా బ్రహ్మ నందం పుట్టినరోజు సందర్భం గా, శ్రీకృష్ణ గోశాల ప్రెసిడెంట్ దేవకి సుబ్బారావు కి, గోవుల ఆహార నిమిత్తం రూ.11,116/- లు అందజేశారు. వాకర్స్ అసో సియేషన్ సభ్యులకు, బిస్కెట్ ప్యాకెట్లు, చేతి రుమాళ్ళు పంపి ణీ చేశారు. చీరాల, పేరాల దీన జన సేవా అన్నదానసంఘానికి, శ్రావణి పుట్టిన రోజు సందర్భం గా ఒక బస్తా బియ్యం అందజే శారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పోలుదాసు రామకృష్ణ, చింతా రమేష్ బాబు, అమరా వీరాంజ నేయులు, పామర్తి వెంకట రమ ణారావు, తిరుపతిరావు, బ్రహ్మ నందం, నారాయణమూర్తి,చెన్న నారాయణ, శ్రీనివాసరావు, పూ ర్ణచంద్రరావు, భాస్కరరావు,రాం బాబు కాటమరాజు, వాకింగ్ అ సోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# రాంకీ ఫౌండేషన్ ఉచిత క్యాన్సర్ శిబిరానికి విశేష స్పందన









**పరవాడ(పెన్ పవర్): ఆగస్టు 3**

రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశాఖ ఫార్మసిటీ సహకారంతో తాడి పంచాయతీలో శుక్రవారం నిర్వహించిన ఉచిత క్యాన్సర్ పరీక్షల శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో క్యాన్సర్ అవగాహన, ఉచిత స్క్రీనింగ్ టెస్టులు చేయడం జరిగినది. కార్యక్రమాన్ని మాజీ మండల అధ్యక్షులు మాదంశెట్టి నీలబాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం మాజీ ఎంపీపీ నీల బాబు మాట్లాడుతూ విశాఖపట్నం శివారు గ్రామాలు అభివృద్ధి చెందటంతో పాటు క్యాన్సర్ కూడా వేగంగా వ్యాప్తి చెందుతుందని దీనిని ముందస్తుగా గుర్తించినప్పుడే ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చు అని అన్నారు. తెలియజేశారు. మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ క్యాన్సర్ వైద్య నిపుణురాలు డాక్టర్ ఎన్ సుధా నందన్ మాట్లాడుతూ క్యాన్సర్ గుర్తింపు పరీక్షలు చేసుకోవడానికి యువత ముందుకు రావడం లేదని, దీనిపై రాంకీ ఫౌండేషన్ లాంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి అవగాహన కల్పించడం అభినందించదగ్గ విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొడ్డుపల్లి అప్పారావు, స్థానిక నాయకులు జి. అచ్చిబాబు, కోమటి సూరిబాబు, ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ నదియా పాల్గొన్నారు. తాడి పంచాయితీ నుండి ఈ శిబిరంలో 80 మంది స్త్రీ , పురుషులు పరీక్షలు చేయించుకున్నారు. తమ పంచాయితీ పరిధి లో క్యాన్సర్ పరీక్షలు నిర్వహించడం పట్ల తాడి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## వాంబే కాలనీ వెంకటేశ్వర స్వామి ఆలయ

# సముదాయంలో అన్న సమారాధన





**గాజువాక : పెన్ పవర్, ఆగస్టు03**

జీవీఎంసీ 65 వ వార్డు పరిధి వాంబే కాలనీ కొలువై ఉన్న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరుని సన్నిధిలో ప్రతి శనివారం భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించడం చాలా గొప్ప విషయమని ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డి రమణ అన్నారు. ప్రతి శనివారం లాగే ఈ శనివారం కూడా ఆలయానికి వచ్చే భక్తులకు అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దొడ్డి రమణ , సంతోషి కుమారి పాల్గొని వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి భక్తులకు అన్నసమారాధన కార్యక్రమాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా దొడ్డి రమణ మాట్లాడుతూ స్వామివారి ఆలయ నిర్మాణం పనులు ప్రారంభం నుండి ప్రతి శనివారం స్వామివారు భక్తులకు అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఆలయ ధర్మకర్త మంత్రి మంజులను అలాగే కమిటీ సభ్యులను ముఖ్యంగా అన్నసమారాధన కార్యక్రమానికి సహాయ సహకారాలు అందిస్తున్న దాతలను ప్రత్యేకంగా అభినందించారు. ఆలయ నిర్మాణంలో భాగస్వాములవుతున్నా ప్రతి ఒక్క ఆ సభ్యునికి పేరు పేరునా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్తనీ అప్పల రెడ్డి, పెంటకోట రాజు, గొరుసు రామలక్ష్మి, కొవిరి జానకి,పండూరి సత్యవతి, ఉషారాణి, చిన్నమ్మలు, బొబ్బిలి స్వాతి,మంగ, మళ్ళ లక్ష్మి, భవాని, కాంతమ్మ, సేనాపతి వెంకటలక్ష్మి, వనవాడ వెంకటలక్ష్మి, హిమజ, కొంద్రపు చిట్టమ్మ, బండారు రామలక్ష్మి, లక్ష్మమ్మ, ఈశ్వరమ్మ, గుంట పద్మావతి, మురళి రెడ్డి,గరికీ కోటేశ్వరరావు , ఆళ్ల శ్రీను, ఆడారి శ్రీనివాసరావు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అసరడలో చెట్టు విరిగిపడి తెగిన విద్యుత్ తీగలు

**రాత్రీ సమయం కావడంతో తప్పిన పెను ప్రమాదం**

**రోడ్డుకి చెట్టు అడ్డంగా ఉండడంతో వెనుదిరుగుతున్న వాహనాలు, ఒడిస్సా ఆంబులెన్స్**

**24 గంటలు కావస్తున్న పట్టించుకోని సంబంధిత అధికారులు.**

**వెంటనే రహదారి క్లియరెన్స్ చేయాలి -వైసిపి నాయకుడు గొల్లోరి దేవా, గ్రామస్తులు.**







**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 03**

ముంచంగిపుట్టు మండలం, మారుమూల వనుగుమ్మ పంచాయతీ ఆసరాడ గ్రామంలో ప్రధాన రహదారి వద్ద భారీ వృక్షం విరిగిపడి విద్యుత్ తీగల మీద పడటంతో తీగెలు తెగి నేలకు పడ్డాయి. ఈ ఘటన మీద వైసిపి నాయకుడు దేవా, గ్రామస్తులు బోడ్నాయిక్ శుభన్, గురు, సిదేష్,శెట్టి సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడ్డాయని దీనివల్ల రోడ్డు ప్రక్కన ఉన్న పనస చెట్టు విరిగి విద్యుత్ తీగల మీద పడి నేల కొరగాయి అన్నారు. రాత్రి సమయం కావడం, ఆ సమయంలో కరెంటు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందన్నారు. విద్యుత్ శాఖ అధికారులు వచ్చి విద్యుత్ పునరుద్ధరించారని, భారీ వృక్షం రోడ్డుకు అడ్డంగా ఉండిపోయింది అన్నారు. ఈ మార్గంలో ప్రయాణం చేసే వాహనాచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఒడిస్సా అంబులెన్స్ వచ్చి వెను దిరిగిన పరిస్థితి నెలకొందన్నారు. భారీ వృక్షం కావడంతో గ్రామస్తులు వాటిని తొలగించడానికి కష్టతర మవుతుందన్నారు. ఇప్పటికీ 24 గంటలు కావస్తున్న ఆర్ అండ్ బి అధికారులు, పంచాయితీ అధికారులు పట్టించుకోక పోవడం విడ్డూరమన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెట్టును కోయించి వెంటనే రోడ్డు మార్గాన్ని క్లియరెన్స్ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## చంటి పిల్లలకు తల్లిపాలు శ్రేయస్సుకరం

### సంపూర్ణ ఆరోగ్యంనకు

### పోషకాలున్న ఆహారం తీసుకోవాలి

### ఐసిడిఎస్ సిడిపిఓ విజయకుమారి



**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు**

తల్లి బిడ్డ సంపూర్ణ ఆరోగ్యం పొందేందుకు పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి విజయకుమారి అన్నారు. తల్లి పాలు వారోత్సవాల్లో భాగంగా మండలంలోని రాజేంద్రపాలెం సెక్టర్, నడింపాలెం సెక్టర్ పరిధిలో ఉన్న సురేంద్రపాలెం మరియు లూసం, ముకుడుపల్లి , కొర్రపాడు, సాకులపాలెం, చౌడుపల్లి, బలబద్రం, కొండ గోకిరి, గంగవరం, యు చీడి పాలెం గుజ్జుమానుపాకలు, బూద రాళ్ల, వై ఎన్ పాకలు, అంతాడ బంగారం పేట రొబ్బ సింగి, తదితర,గ్రామాల అంగన్వాడీ కేంద్రాల్లో శనివారం తల్లి పాలు వారోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో అంగన్వాడీ పిల్లలు, తల్లులతో కలిసి ర్యాలీ జరిపారు. అనంతరం పి ఓ మాట్లాడుతూ... పుట్టిన బిడ్డ కు తల్లి పాలుకు మించిన ఆరోగ్యం, బలం మరొకటి ఉండదన్నారు. అలాగే చంటి పిల్లల కు పాలు పెట్టే విధానాన్ని పిల్లల తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమం లో సూపరవైజర్ కనక మహాలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు, జిపి రమ్య లత, పివీ రమణమ్మ, కె.వరలక్ష్మి, ఏ అమ్మాజీ, ఎన్ నారాయణమ్మ, కె రాణి, ఎస్ జోగులమ్మ, వి చిలకమ్మా ,సాయి కుమారి, జి అచ్చి యమ్మ, బి సింహాచలం, రేగేటి పద్మ, కుమారి, గీత, రాజేశ్వరి తదితర అంగన్వాడి కార్యకర్తలు, పిల్లలు, పిల్లల తల్లులు, ఆశ కార్యకర్తలు, సచివాలయ ఏఎన్ఎం, మహిళా పోలీసులు, తదితరులు పాల్గొని తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేశారు

## డాక్టర్ గంగులయ్యను కలసిన రంపచోడవరం నియోజకవర్గ జనసేన నాయకులు



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 3**


అరకు పార్లమెంట్ జనసేన పార్టీ అధ్యక్షులు పాడేరు ఇన్చార్జ్ డాక్టర్ వంపురి గంగులయ్యను రంపచోడవరం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కుర్ల రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా రంపచోడవరం నియోజకవర్గానికి సంబంధించి పలు కీలక అంశాలపై, నాయకత్వ నిర్మాణం పై కూలంకుషంగా చర్చించారు. అలాగే నియోజకవర్గ పరిధిలో జనసేన పార్టీలో నెలకొన్న అవరోధాలను గురించి చర్చించారు. నియోజకవర్గంలో ఉన్నటువంటి అవరోధాలను జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లాలని వారు గంగులయ్యకు వివరించారు. అధినాయకత్వం ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికలలో యువ నాయకత్వం విషయంలో మీరు దిశా నిర్దేశం చేసిన ఏ ఒక్క నిర్ణయాన్ని తూచా తప్పక పాటిస్తామని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని గంగులయ్యకు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ గంగులయ్య వారితో మాట్లాడుతూ కచ్చితంగా పార్టీ నిర్మాణం, గత ఎన్నికలలో పనితీరు వంటి అంశాలను గమనించటం జరిగిందని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడటానికి మీ వంతు కృషి చెప్పుకోదగ్గ ఫలితాన్ని ఇచ్చిందని వారితో అన్నారు. అదే సమయంలో కొంతవరకు నిరాదరణ ఆరోపణలున్నప్పటికీ వాటినన్నిటిని అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్తామని, ఇకపై మీరంతా సమిష్టి కృషితో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఇంచార్జ్ కుర్ల రాజశేఖర్ రెడ్డి, వివిధ మండలాల జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### స్థాయి సంఘం ఎన్నికల బరిలో

## 20 మంది అభ్యర్థులు ఖరారు

### -జీ.వీ.ఎం.సీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ





FORM- VIII
(See rule: 12)
LIST OF CONTESTING CANDIDATES
Election to Standing Committee, Greater Visakhapatnam Municipal Corporation

| Sl. No | Name of the Candidate | Sex | Address |
|---|---|---|---|
| 1 | Akkramani Rohini / అక్రమాని రోహిణి | Female | D. No. 7-42-122/6, Sangivalasa, Bheemunipatnam, Visakhapatnam – 531162. |
| 2 | Imran Mohammed / ఇమ్రాన్ మహమ్మద్ | Male | D. No. 12-45-2/1, BC Road, New Gajuwaka, Visakhapatnam – 530026. |
| 3 | Karajada Venkata Naga Sashikala / కరజాడ వెంకట నాగ శశికళ | Female | D. No. 49-53-2016, Divya Sakthi Apartments, B.S. Layout, Seetamadhara, Visakhapatnam – 13. |
| 4 | Galla Polipalli / గల్లా పోలిపల్లి | Male | D. No. 71-31-1160/1, Chintalova, Pedagantyada, Visakhapatnam – 530005. |
| 5 | Golageni Veerarao / గొలాగాని వీరారావు | Male | D. No. 48-2-17/1, Srinagar, Visakhapatnam. |
| 6 | Thota Padmavathi / తోట పద్మావతి | Female | D. No. 31-31-5, Saibaba Street, Allipuram, Visakhapatnam. |
| 7 | Nakkella Lakshmi / నక్కెళ్ళ లక్ష్మి | Female | D. No. 2-4-41, Street No. 9, MVP Colony, Visakhapatnam – 530017. |
| 8 | Nolli Nookaratna / నొల్లి నూకరత్న | Female | D. No. 5-1-128, Pedajalaripeta, Waltair Depot, Visakhapatnam – 530017. |
| 9 | Palla Appalakonda / పల్లా అప్పలకొండ | Female | D. No. 10-11-33/1, Ramnagar, Visakhapatnam – 530002. |
| 10 | Pisini Varaha Lakshmi Narasimham / పిసిని వరాహ లక్ష్మి నరసింహం | Male | D. No. 3-219, Kapu Veedhi, Simhachalam, Visakhapatnam. |
| 11 | Pilla Mangamma / పిల్లా మంగమ్మ | Female | D. No. 1-159/B/1, Pilakavanipalem, Madhurawada, Visakhapatnam – 530041. |
| 12 | Balla Srinivasa Rao / బల్ల శ్రీనివాస రావు | Male | D. No. 4-29, Balla Street, Vepagunta, Visakhapatnam. |
| 13 | J. Bhipin Kumar Jain / జె. బిపిన్ కుమార్ జైన్ | Male | D. No. 30-8-32, Bhanu street, Dabagardens, Visakhapatnam – 530020. |
| 14 | Bommidi Ramana / బొమ్మిడి రమణ | Male | D. No. 58-21/5/4, Flat No. TF – 1, Surya Sundara Enclave, Butchirajupalem, Visakhapatnam – 530027. |
| 15 | Murru Vani / ముర్రు వాణి | Female | D. No. 57-25-5/6, Thummadapalem, Kancharapalem, Visakhapatnam. |
| 16 | Reyyi Venkata Ramana / రెయ్యి వెంకటరమణ | Male | D. No. 32-22-28/4/3, Madhavadhara, Visakhapatnam. |
| 17 | Lakshmibai Puli / లక్ష్మీబాయి పులి | Female | D. No. 20-18-02, Nelli Mukku, Pedagantyada, Visakhapatnam – 530044. |
| 18 | Villuri Bhaskar Rao / విల్లూరి భాస్కర రావు | Male | D. No. 8-42-16, Tamil Street, China Waltair, Visakhapatnam 530017. |
| 19 | Saragadam Rajashekhar / శరగడం రాజశేఖర్ | Male | D. No. 35-18-15/1, Gavara Kancharapalem, Visakhapatnam – 530008. |
| 20 | Sadi Padmavati (Padma Reddy) / సాడి పద్మావతి (పద్మా రెడ్డి) | Female | D. No. 51-2-3/12, Nakkavanipalem, Near AMG Hospital, Visakhapatnam – 530013. |

Note: The poll shall be taken on 07.08.2024 between 10.00 AM and 2.00 PM at the Polling Station (Meeting Hall, Main Office, GVMC, Visakhapatnam), as already notified.

Dated.03.08.2024

Signature of the Commissioner

**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 03**

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ స్థాయి సంఘం ఎన్నికల బరిలో 20 మంది అభ్యర్థులు కూడా పోటీలో ఉన్నట్లు జీవీఎంసీ కమిషనర్ పి.సంప త్ కుమార్ ఆదేశాల మేరకు అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. స్థాయి సంఘం ఎన్నికలకు 20 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారని, ఆగస్టు 3వ తేదీ మధ్యాహ్నం 3 గంటల లోపు నామినేషన్ పత్రములను ఎవరూ ఉపసంహరిం చుకోనందున, నామినేషన్ వేసిన 20 మంది అభ్యర్థులు ఎన్నికల పోటీలో ఉన్నారని అదన పు కమిషనర్ తెలిపారు. సంబంధిత అభ్యర్దుల జాబితాను జి.వి.ఎం.సి ప్రధాన కార్యాలయం నోటీసు బోర్డు నందు ప్రదర్శించడమైనదన్నారు. ఆగస్టు 7, 2024 (బుధవారం) ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎన్నికలు నిర్వహించడం జరుగు తుందని అదే రోజు ఫలితాలు కూడా వెల్లడిం చడం జరుగునని ఆయన తెలిపారు.

## ముర్రుపాలు శిశువుకు మొదటి టీకా..

### ఐసిడిఎస్ సిడిపిఓ ఏ.లక్ష్మీదేవి డాక్టర్ అచ్యుత్





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 3**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో ఐసిడిఎస్ సిడిపిఓ ఏ లక్ష్మీదేవి, స్థానిక పిహెచ్సి డాక్టర్ అచ్యుత్ ఇతర సిబ్బంది కలిసి ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా తల్లిపాల యొక్క విశిష్టతను గురించి వివరించారు. పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రిపాలు తాగించాలని,తల్లిపాలలో ప్రోటీన్లు,కార్బోహైడ్రేట్స్, కొవ్వు పదార్థాలు, విటమిన్ ఏ,బి,సి, ఈ ఉంటాయి అని మొదట తల్లిపాలను తాగించడం వలన వ్యాధి నిరోధక టీకా గా పనిచేస్తుందని వివరించారు. పుట్టిన శిశువుకు వ్యాధులు రాకుండా నివారించడానికి తల్లిపాలు దోహదపడతాయని తెలిపారు.తల్లి పాలు తాగే పిల్లలకు శరీరక మానసిక వికాసం ఎక్కువగా ఉంటుంది అని తెలిపారు. డాక్టర్ అచ్యుత్ మాట్లాడుతూ తల్లిపాలు వలన పిల్లల పెరుగుదల మరియు అభివృద్ధి ఉత్పన్నం అవటానికి దోహదపడుతుందని వివరించారు. తల్లిపాలు ముద్దు, డబ్బా పాలు వద్దు, తల్లిపాలు అమృతం అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆసుపత్రిలో ప్రసవించిన బాలింతను సందర్శించి తల్లిపాల అవశ్యకతను వివరిస్తూ బిడ్డకు ఏ విధంగా పాలు పట్టాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు డి.మోహిని, డి.వలసమ్మ, డి. కృష్ణకుమారి,ఎఎన్ఎం, అంగన్వాడీ కార్యకర్తలు తల్లులు పాల్గొన్నారు.

## పోలీస్‌లు ఆధ్వర్యంలో

## చట్టాలపై అవగాహన సదస్సు

### జూనియర్ కాలేజి లో విద్యార్థులు తో మమేకం

**కురుపాం పెన్ పవర్ ఆగస్ట 03 :**

కురుపాం గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటుచేసి కొత్త చట్టాలు, ఈవ్టీజింగ్,పోక్సో చట్టం మరియు సైబర్ నేరాలపై అవగాహన కల్పించి, విద్యార్థులు గంజాయి, మద్యం వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండమని పలు సూచనలు కురుపాం ఎస్సై షణ్ముఖ రావు ఆధ్వర్యం లో వివరించారు..స్టూడెంట్ లైఫ్ ఎదురుపడే సున్నితం అయిన అంశాలు పై వివరంగా తెలియచేసి విద్యార్థులు భవిష్యత్ పై ఉన్నత శిఖరాలు చేరుకోడానికి పలు విషయాలు చర్చించారు... ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పై సుడిగాలి పర్యటన ఎమ్మెల్యే గణబాబు







**విశాఖ సిటి, పెన్ పవర్, ఆగస్టు 03**

జి.వి. ఏం.సీ పరిధి 58 వార్డ్ ఏదురువాని పాలెం, ములగాడ గ్రామంలో శనివారం విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు పర్యటించారు, స్వయంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసు కున్నరు, స్థానిక సమస్యలు, పూర్వకాలం నుం చి నీవసిస్తున్న గృహాలకు పట్టాలు లేవు, ఈ నివాస ప్రాంతం గ్రమకంఠం అని రిజిస్ట్రేషన్ చేయటము లేదు, చిన్న వర్షము వచ్చిన గృహా లలోకి వరద నీరు తో పొంగి ప్రవహిస్తుంది, మలగాడ లో నిర్మించిన టిడ్కో గృహాలు స్థానిక ప్రజలకు కల్పించాలి, ములగాడ గ్రామ దేవత టెంపుల్ చుట్టు ఉన్న కాలి భూమినీ శాశ్వతం గా గ్రామ దేవత టెంపుల్కు చెందేవిధంగా ప్రభుత్వము నుంచి, అనుమతి ఈప్పించవలసింది గా ప్రజలు తమ సమస్యల విన్నవించారు ఎమ్మె ల్యే గణబాబు తక్షణమే స్పందించి సంబంధిత అధికారులుతో మాటలాడి, తోరలో పరిష్కరిస్తా నని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింహాచలం దేవస్థానం పనులను..

**పరిశీలించిన దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్**





**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 3**

శ్రీ వరాహాలక్ష్మీనరసింహ స్వామివారి దేవస్థానం, సింహాచలానికి కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ పధకంలో భాగంగా సింహాచలం దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి పనులను రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ శనివారం ఆలయకాది నిర్వహణ అధికారి శ్రీనివాస్ మూర్తి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రాజు, రాంబాబులతో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించారు. కొండ దిగువ పుష్కరిణీ సత్రం, కళ్యాణ మండపం, ఘాట్ రోడ్డు లో వై జంక్షన్, క్యూ కాంప్లెక్స్ , యాంపీ థియాటర్ అన్నదానం కోల్డ్ స్టోరేజ్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. దేవస్థానం, పర్యాటక శాఖ ఇంజినీర్లు పనులు జరుగుతున్న తీరును కమిషనర్ కి వివరించారు. నాణ్యత లో ఎక్కడా రాజీపడొద్దని త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం సింహగిరి పైన ఆనంద నిలయంలో అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేసి ప్రణాళికలను చూపించారు. రూ.54 కోట్ల రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా చూడాలని అన్నారు. అనంతరం కమిషనర్ సతీ సమేతంగా సింహాచలేశుని దర్శనం చేసుకున్నారు. వీరికి ఆలయ ఈఓ శ్రీనివాసమూర్తి నాదస్వర వేద మంత్రలతో స్వాగతం పలికి ముందుగా కప్పస్తంభం ఆలింగనము తదుపరి బేడ మండపము ప్రదక్షిణ అనంతరము స్వామివారి దర్శనం తదుపరి వేద పండితులచే వేద ఆశీర్వచనం ఇచ్చి స్వామివారి శేష వస్త్రముతో సత్కరించి ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎస్ శ్రీనివాస్ మూర్తి స్వామివారి పటము మరియు ప్రసాదాలను అందజేశారు. ఈ ఈ లు శ్రీనివాసరాజు, రాంబాబు తో పాటు ఇంజినీరింగ్ పరిపాలన విభాగం అధికారులు కమిషనర్ వెంట ఉన్నారు.

# భోజనం రుచి చూసి పలు సూచనలు చేసిన కలెక్టర్

**పౌష్టిక విలువలతో కూడిన భోజనం అందించాలి**

**వన్ టౌన్ జీ.వీ.ఎం.సీ హైస్కూలులో మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్**







**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్ట్ 03**

పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు పౌష్టిక విలువ లతో కూడిన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ నిర్వాహ కులను ఆదేశించారు. శనివారం ఉదయం వన్ టౌన్ (పాత పోస్టాఫీస్) పరిధిలోని జీ.వీ.ఎం.సీ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల తనిఖీలో భాగంగా పిల్లల హాజరు పట్టీలను, అక్కడ మధ్యాహ్నం భోజన పథకం అమలు తీరును కలెక్టర్ పరిశీలిం చారు. పిల్లలకు పెట్టే భోజనం నాణ్యతను పరిశీలించి, రుచి చూశారు. అనంతరం విద్యా ర్థులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్య మైన ఆహారాన్ని అందించాలని, పౌష్టిక విలువ లు కలిగిన భోజనాన్ని సమకూర్చాలని, నిర్ణీత సమయానికి అందజేయాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యం కూడా అదేనని కలెక్టర్ గుర్తు చేశారు. కాసేపు వివిధ తరగతుల విద్యార్థులతో మమేకమైన ఆయన అక్కడ అందుతున్న విద్య గురించి, ఇతర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులందరూ బాగా చదువు కుని, ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల పరిసరాల ను, అక్కడ పరిస్థితులను గమనించి, ప్రధాన ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, నిర్వాహ కులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు పనిలో రక్షణ పనిముట్లు ఎక్కడ?



**గాజువాక: పెన్ పవర్, ఆగస్టు 03**

జివిఎంసి పారిశుద్ధ్యం కార్మికుల మస్ట్ర్ ఆఫీస్లు లేక బస్ స్టాప్ రోడ్ల పై మస్ట్ర్ వేస్తున్నారు. వెంటనే మస్ట్ర్ ఆఫీస్లు ఏర్పాటు చేయాలి. జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు గాజువాక జోన్-6, కమిటీ డిమాండ్ కురుస్తున్న వర్షం. వదలని వర్షం వల్ల పారిశుద్ధ్యం పని మెరుగుపడాలంటే కార్మికులకు రైన్ కోట్లు ఇవ్వాలని, జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జివిఎంసి కమిషనర్కి వినయ విధేయతో విన్నపం. తెలియజేస్తూ, 24,25 నెంబర్లు నైట్ ప్యాకేజీ , 70వ వార్డు పారిశుద్ధ్యం కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జోన్-6, కమిటీ, గొలగాని అప్పారావు, జనరల్ సెక్రెటరీ మాట్లాడుతూ, ప్రజా భాగస్వామ్యంలో స్వచ్ఛత సాధ్యం. విశాఖ నగరానికి స్వచ్ఛ సర్వేక్షన్ లో నెంబర్ వన్ ర్యాంకు సాధనకై కార్మికులకు పనిముట్లు, సేఫ్టీ పరికరాలు, సీజన్ వ్యాధులు ప్రభావం కార్మికులకు, ప్రజలకు దరి చేరకుండా ఉండాలంటే, వదలని వర్షంలో పనిచేయాలంటే, ఊర్లో పనిచేసిన కార్మికులందరికీ రైన్ కోట్లు, సబ్బులు, కొబ్బరి నూనె , గమ్ము బూట్లు, చవ్వాకులు, పార్లు, తోపుడు బండ్లు, సప్లై చేయాలన్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులు, క్యాన్సర్ తో, ఈఎస్ఐ హాస్పిటల్ లో కేజీహెచ్ లో, ట్రీట్మెంట్ చేసుకుంటూ, అనారోగ్యంతో బాధపడుతు మంచానికి పరిమితమైన కార్మికులు డ్యూటీ కి హాజరు కాని పరిస్థితుల్లో ఉన్న పారిశుద్ధ్యం కార్మికుల కుటుంబ సభ్యులకు పని కల్పించి, ఉపాధి అవకాశాలు ఇవ్వాల అని అన్నారు. బదిలీగా పనిచేస్తున్న వాళ్ల పేర్లు రిజిస్టర్ లో నమోదు చేయాలని కోరారు. ఈ సమావేశంలో కే.కిరీటం, సిఐటియు నాయకులు మాట్లాడుతూ, కార్మికులకు నష్టం కలిగించే 4 లేబర్ కోడ్స్ లను రద్దు చెయ్యాలి, సీఎం పర్యటన సందర్భం లలో కార్మిక నాయకుల గృహనిర్బంధనం, ముందస్తు అరెస్టు, కూటమి ప్రభుత్వం పూర్తిగా ఆపాలన్నారు. ఈ సమావేశంలో బాల రాజు, విజయ్, చిన్న తల్లి, రాములమ్మ, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక పత్రికల సమస్య పరిష్కారానికి ఏపీ.డబ్ల్యూ.జే.ఎఫ్ కృషి

**విశాఖ సిటీ, ఫన్ పవర్,ఆగస్టు 03**

స్థానిక పత్రికల సమస్యలను పరిష్కరించేం దుకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరే షన్ గట్టిగా కృషి చేస్తుందని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు చెప్పా రు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలోని ఏపీ ఎన్జీవోల సంఘం కార్యాలయంలో విశాఖప ట్నం జిల్లా చిన్న, మధ్య, మరియు పీరియాడిక ల్స్ సంపాదకుల సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ స్థాని క పత్రికలకు అక్రిడేషన్లు, ప్రకటనలు, న్యూస్ ప్రింట్ వంటి సమస్యలు పరిష్కారానికి పాటుప డతామని రాష్ట్ర స్థాయిలో గట్టిగా కృషి చేస్తా మని పేర్కొన్నారు. చిన్న, మధ్య మరియు పీడియాడికల్స్ సంపాదకులు ఎవరైనా ఆర్థిక ఇబ్బం దులకు లోనైతే వారి తరపున 1250 రూపాయ లు మెడిక్లెయిమ్ చెల్లిస్తానని హామీ ఇచ్చారు. స్థానిక పత్రికల సంపాదకుల సమస్యలను తనవిగా భావించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఏపీడబ్ల్యూజేఎఫ్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పోతుమహంతి నారాయణ్ మాట్లాడుతూ స్థానిక పత్రికల సంపాదకుల అసోసియేషన్కు కొత్త కార్యవర్గం ఒకటి రెండు రోజులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ప్రతి ఒక్కరి సమస్య తమవిగా భావించి వాటిని పరిష్కరించేందుకు పాటుపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో




ఏ.పీ.డబ్ల్యు.జే.ఎఫ్ కార్యదర్శి జి. శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు డి రవికుమార్, పి.ఎస్. ప్రసాద్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఏ. సాంబశివరావు ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, కార్యదర్శి మదన్ ఇతర ప్రతినిధులు బండారు శివప్రసాద్, ఎన్.రామ కృష్ణ,గొడబ రాంబాబు, పక్కి వేణుగోపాల్, చింతా ప్రభాకరరావు, సురేష్ పట్నాయక్, నగేష్,కృష్ణమూర్తి నాయుడు కె కృష్ణపాత్రో, కిషోర్, నర్సింగరావు, సత్యనారాయణ, మళ్ళ దేవ త్రినాథ్, నెలరాజు నర్సింగరావు, శేషు తదితరులు పాల్గొన్నారు. పలువురు సంపాద కులు తమ తమ అభిప్రాయాలను ఈ సందర్భంగా తెలియజేసారు.

# ఊరుకి మేలు చేసే కమిటీ కుర్రాళ్ళు

**-ఆగస్టు 9న విడుదల -నిర్మాత నీహారిక కొణిదెల**

**విశాఖ సిటీ, పెన్ పవర్ ఆగస్టు 03 :**



నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడి యోస్ బ్యానర్స్పై రూపొందిన చిత్రం 'కమిటీ కుర్రోళ్ళు'యూనిట్ శనివారం విశాఖలో సందడి చేసింది. ఈ సినిమాకు యదు వంశీ దర్శకుడు. ఆగస్ట్ 9న ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా రిలీజ్ చేసేం దుకు సన్నాహాలు చేస్తున్నారు. చిత్ర ప్రమోషన్స్ లో భాగంగా శనివారం ఎం.వి పి కాలనీ గాది రాజు ప్యాలెస్‌జ లో జరిగిన ప్రెస్ మీట్ లో నిహారి క కొణిదల తో పాటు యూనిట్ సభ్యులు పాల్గొ న్నారు. చిత్రం నిర్మాత నీహారిక కొణిదెల మాట్లా డుతూ, ఈ సినిమా ఆగస్టు 9 న విడు దల అవుతుంది అన్నారు. అనుదీప్ దేవ్ వీనుల విందుగా సంగీతం అందించారు అని ప్రశంసిం చారు. ఆర్ ఆర్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగా వచ్చాయి అన్నారు. సాయి కుమార్ కీలక పాత్ర లో కనిపిస్తారు అన్నారు. ఇది 1990 దశకంలో కథాంశం అన్నారు. తాను కూడా 90 కిడ్ కావ డంతో వంశీ చెప్పిన కథకు కనెక్ట్ అయ్యాను అన్నారు. నాన్న, వాళ్ళు గోదావరి జిల్లా అయినా తాను పుట్టి పెరిగినది హైదరా బాద్ అన్నారు. నాన్న కథ విని బాగా కనెక్ట్ అయ్యారు అని సంతొషం వ్యక్తం చేశారు. గ్రామీణ జాతర బ్యాక్ డ్రాప్ తో కథ నడుస్తుంది అన్నారు. కథా నుసారం కొత్త నటీనటులను తీసుకున్నాం. ఇందులో ఐదుగురు అమ్మాయిలు, 11 మంది యువకులు వుంటారు అన్నారు. కులాలు రిజర్వేషన్లు కొంచెం టచ్ చేశాం అన్నారు. వ్యవస్థ ఎలా ఉంటుంది అన్నది ఈ సినిమాలో చూపించాం అన్నారు. పంచాయితీ ఎన్నికలలో రాజకీయాలు ఎలా వుంటాయి అన్నది చిత్రంలో చూపించాం అని పేర్కొన్నారు. ఇది భావోద్వేగా లు, డ్రామతో కూడిన చిత్రం అన్నారు. సినిమా టీజర్, ట్రైలర్ లకు ఇప్పటికే మంచి స్పందన వచ్చింది అన్నారు. విశాఖ తో తనకు మంచి అనుబంధం వుంది అన్నారు. తన తొలి సినిమా షూటింగ్ విశాఖలో జరిగింది అన్నారు. విశాఖ కు చెందిన ప్రసాద్, సందీప్, రుషిక తదితరులు ఇందులో నటించారు. అమలా పురం, గన్న వరం ప్రాంతాల్లో షూటింగ్ జరిగింది. ప్రతి మనిషి జీవితంలో జరిగే సంఘటనలు ఇందులో వుం టాయి. పెద్దోడు పాత్ర అందరినీ ఆకట్టుకునే విధంగా వుంటుంది. ఈ సినిమా పూర్తి కుటుంబ సమేతంగా చూడదగ్గ సినిమా అన్నారు. చిత్రం నటుడు ప్రసాద్ మాట్లాడుతూ, తాను ఇందులో పెద్దోడు పాత్ర చేశాను అన్నారు. కామెడీ , ఏమోషన్స్ తో కూడిన చిత్రం అన్నారు.కో ప్రొడ్యూసర్ ఫని మాట్లాడుతూ, ప్రతి ఊరు వాడలో ఈ సినిమా గురించి మాట్లాడుకుంటున్నారు. విశాఖలో ప్రమోషన్ చేయడం సంతోషంగా ఉందని అన్నా రు. మీడియా సమావేశంలో చిత్ర ఎగ్జిక్యూ టివ్ ప్రొడ్యూసర్ మన్యం రమేష్, చిత్రం నటీనటులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థిని ప్రకటించిన సందర్భంగా.. బొత్సను సన్మానించిన అదీప్ రాజుతో వైఎస్ఆర్సిపి నాయకులు





**పెందుర్తి, పెన్ పవర్, ఆగస్టు 3**

ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్ఆర్సీపీ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించిన మాజీ మంత్రి బొత్స సత్యనారాయణని పెందుర్తి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులతో కలిసి పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజ్ సన్మానించారు. నగరంలో గల బొత్స సత్యనారాయణ నివాసంలో పెందుర్తి నియోజకవర్గం పరవాడ, సబ్బవరం, పెందుర్తి మండల జడ్పిటిసిలు, ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులతో కలిసి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పెద్దలు బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఒక్క ఎంపీటీసీ, జడ్పిటిసి, కార్పొరేటర్ సమన్వయంతో ఎన్నికల్లో విజయకేతనం ఎగరవేసే దిశగా అడుగులు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లో పైల శ్రీనివాస్, పైలా సన్యాసిరాజు, బోకం రాము, కొట్టాన రాము, ఉప్పిలి కనకరాజు, మధుపడ అంజి, చుక్కా రామ్ నాయుడు, కర్రీ బాబు, సబ్బవరపు ముత్యాల నాయుడు,పాలిశెట్టి సురేష్ రాజ్, కాపుశెట్టి శేషు బాబు,బోని నాయుడు,కర్రి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన అడహాక్ కమిటీ సభ్యులు



**అనకాపల్లి, పెన్ పవర్, ఆగస్టు 3**

జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహాక్ కమిటీ సభ్యులు జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఐపిఎస్ ని మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలియజేశారు. అనకాపల్లి జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహాక్ కమిటీ సభ్యులు జిల్లా పోలీసు కార్యాలయం లో పోలీస్ అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు, సెక్రటరీ ఇన్స్పెక్టర్ కుమార్ స్వామి నేతృత్వంలో సమావేశం అయ్యి పోలీస్ సిబ్బంది సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంలో విధినిర్వహణలో మరణించిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు ఆర్థికంగా సహాయ పడాలని, అదేవిధంగా పోలీస్ పిల్లలకు ఎడ్యుకేషన్ స్కాలర్ షిప్ ఇవ్వాలని తీర్మానించుకుని, జిల్లా ఎస్పీ గారిని కలిసి వినతి పత్రం సమర్పించారు. అనకాపల్లి జిల్లా పోలీస్ సిబ్బందికి చేయబోయే కార్యక్రమాల గురించి ఎస్పీ గారికి తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది సంక్షేమం ఎప్పుడు మొదటి ప్రాధాన్యంగా ఉంటుందని అన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాలతో ముందుకు రావడం అభినందనీయం అని జిల్లా పోలీసు అధికారుల సంఘానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారుల సంఘం ట్రెజరర్ హెచ్.సి లలిత, రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం సభ్యుడు ఏఎస్సై గిరి, సంఘం సభ్యులు ఏఎస్సై మోహన్, ఏఎస్సై మొహిద్దిన్, ఏఎస్సై రమణ, హెచ్.సి మల్లీశ్వరి, హెచ్.సి సత్యనారాయణ, హెచ్.సి అచ్చియ్య తదితరులు పాల్గొన్నారు.

# మాపై వచ్చిన ఆరోపనలు నిరాధారం

## కొంత కాలం పాటు మీడియాకు దూరంగా ఉండాలనుకున్న

## ఎన్నికల రిజల్ట్ తర్వాత షాక్ లోకి వెళ్ళిపోయాను

## నా పై పలు కథనాలు రాస్తూనే వున్నారు:మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ





**విశాఖ తూర్పు పెన్ పవర్ ఆగస్టు 3**

ఎన్నికల ఫలితాలు తర్వాత షాక్ నుండి చేరుకోలేకపోయా. కొంతకాలం పాటు మీడియాకు దూరంగా ఉండాలనుకున్నా,,, ప్రతినిత్యం నాపై పలు కథనాలు రాస్తూనే ఉన్నారు వాస్తవాలకోకుండా వాస్తవాలు రాయడం బాధగా ఉంది. విశాఖ మాజీ ఎంపీ తూర్పు నియోజకవర్గం ఎం వివి సత్యనారాయణ తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా కుటుంబం భార్య,కుమారుడు తోపాటు జీవి టార్గెట్ చేసి కిడ్నప్ చేసిన విషయం తెలిసినదే. హేమంత్ అనే వ్యక్తికీ నాకు సంబంధాలు ఉన్నాయని రాయడం బాధాకరం ఈ కేసుని పూర్తిగా మరో మారు ఎంక్విరీ చేయాలని నేను కూడా కోరుతున్నానని హేమంత్ కి నాకు ఉన్న సంబంధాలను వ్యక్త పరుస్తూ అతనికి నేను 12 స్థలాలు,5 కార్లు,5 విల్లాలు ఆస్తులు ఇచ్చినట్టు కథనాలు రాస్తున్నారని,జైలు నుండి కోర్టుకి వచ్చిన హేమంత సంతకం లేని ఒక ఉత్తరం దొరికిందని ఆ ఉత్తరానికి నాకు సంబంధం వుందనడం దుర్మార్గం కదా! హేమంత్ కి నేను కార్లు ఇచ్చాను అంటూ అయితే ఆ కార్లు నంబర్లు,వాటి రిజిస్ట్రేషన్ సంబందించిన ఆధారాలు చూపించండి అంటూ...గత 5 సంవత్సరాల్లో ఎంపీ గా ఏ ఒక్కరి దగ్గర నేను ఒక్క రూపాయి తీసుకోలేదదాని... తాను ఎమ్మెల్యే గా పోటీ చేసిన సమయంలో కూడా నా డబ్బులు ఖర్చు పెట్టాను తప్పా ఎవ్వరి దగ్గరతీసుకోలేదన్నారు. హేమంత్ అనే వ్యక్తిపై 13 కేసులు ఉన్నాయని కిడ్నప్ జరగక ముందే ఇతనిపై పిడి యాక్టు పెట్టె ఫైల్ సీపీ ఆఫీస్ లో పెండింగ్ లో ఉండిపోయిందని గత 10 సంవత్సరాలుగా నేను మాట్లాడుతున్న ఫోన్ నెంబర్ డేటా తీసుకోండి అంటూ,,, ఆయన ఘాటుగా అన్నారు. కనీసం నేను హేమంత్ ఏ ఒక్కరోజు ఐనా ఫోన్ మాట్లాడితే ఉంటే చూపించండి వ్యక్తుల ప్రతిష్ట దిగజారే విధంగా వార్తలు రాయడం బాధగా ఉందని,గత 20 సంవత్సరాల కాలంలో దాదాపు 100 వరకు బిల్డింగ్స్ నిర్మించిన నాపై ఒక్క కేసు కూడా లేదన్నారు. హేమంత అనే రౌడీ షీటర్ కు నాకు ఎటువంటి సంబంధం లేదు.అతనితో నేను ఒక్క రోజు కూడా మాట్లాడలేదు. కిడ్నప్ వ్యవహారంలో రి ఓపెన్ చేసి దర్యాప్తు చేయాలని కోరుతున్నానని, 63 కోట్ల టీడీఆర్ నేను తీసుకునట్లుగా ఆరోపణలు చేస్తున్నారు. మాస్టర్ ప్లాన్ లో ఉన్న విధంగా 150 అడుగుల రోడ్డు విడిచిపెట్టి నిర్మాణం చేపడుతున్న కూర్మన్న పాలెంలో 2018 లో టీడీపీ అధికారంలో ఉన్న సమయంలోనే అనుమతులు తీసుకున్నానని, 10 ఎకరాల స్థలంలో 47 కోట్ల విలువ చేసే స్థలంలో 175 మందికి 175 ప్లాట్స్ ఇవ్వడం జరిగిందని.ఆ విషయం పోర్ట్ డెప్యూటీ చైర్మెన్ రొక్కం సమక్షంలోనే మాట్లాడం జరిగిందన్నారు. హైగ్రీవ ప్రాజెక్ట్స్ కు నాకు ఎటువంటి సంబంధం లేదు నా వద్ద వుండే చార్టెడ్ అకౌంట్ జీవి కేసుల్లో ఇరుక్కు పోవడంతో ఆ ల్యాండ్ నేను తీసుకోవాల్సి వచ్చిందన్నారు. జగదీష్ అనే వ్యక్తిపై దాదాపు 114 కేసులునమోదయ్యాయని "జీవి "నా సన్నిహితుడు కారణంగా అతనికి మంచి కోరి బాగోగులు చెప్పడం జరిగింది. హేమంత్ అనే వ్యక్తి కి బయటకి వచ్చి సమాజ సేవ చేస్తాడు అనుకుంటే ఆగస్టు 15 వ తేదీన హేమంత్ మెడలో పులా దండ వేసి బయటికి విడిచిపెట్టేయండి అని కోరారు. నా దగ్గర వేలాది మంది కార్మికులు వున్నారు. కోట్లాది రూపాయలు ట్యాక్స్ కడుతున్నాని, చేయని తప్పుకు మా పై నిందలు వేసి విశాఖలో వ్యాపారం చేయకుండా చేస్తున్నారు. నాపై వస్తున్న వార్తలు అవాస్తవం కొన్ని పత్రికల్లో తనపై చెడుగా వార్తలొస్తున్నా మౌనంగా ఉన్నానని, అవాస్తవాలు కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన సతీమణి, స్నేహితుడు జీవీలను చావు వరకు తీసుకెళ్లిన కిడ్నాప్ వ్యవహారంపై ఇప్పుడు కూడా వార్తలు రాయడం దారుణం అని, వ్యక్తిగత కక్షలతోనే ఇవన్నీ జరుగుతున్నాయని అన్నారు.తనకు రౌడీ షీటర్ హేమంత్ మధ్య ఆర్థిక లావాదేవీలున్నట్టు కట్టు కథలు అల్లుతున్నారని, ఈ కేసు వెనుక పూర్తి స్థాయిలో విచారించాలని డిమాండ్ చేశారు. హేమంత్ కు తాను ఐదు కార్లు, ఐదు విల్లాలు ఇచ్చానని రాస్తున్నారని, అవన్నీ ఎవరి వద్ద ఉన్నాయని ఎంవీవీ ప్రశ్నించారు. ఈ విల్లాలు, గిఫ్ట్స్, 12 స్థలాలు ఎక్కాడున్నాయని, హేమంత్ పై హత్య కేసు కూడా నమోదయిందని గుర్తు చేశారు. ఎన్నికల్లో తానెక్కడా విరాళాలు స్వీకరించ లేదని, ఒక కుటుంబాన్ని 13 కేసులున్న రౌడి షీటర్ కిడ్నాప్ చేయడంపై ఎందుకు స్పందించడం లేదో అర్థం కాలేదన్నారు. గత పదేళ్ళ తన కాల్ డేటా పరిశీలించుకోవచ్చని సవాల్ విసిరారు. హేమంత్ కి తానెప్పుడూ కాల్స్ చేయలేదని, మూడ్రోజులపాటు తనపై అసత్య కథనాలు వండివర్చారని, అత్యధిక అపార్ట్ మెంట్లు నిర్మించిన తాను విశాఖ అభివృద్ధికి ఎంతో కృషి చేశానన్నారు. తాను ఏ నేరం చేశానని యూట్యూబ్ చానెల్ లో దుర్భాషలాడుతున్నారని, రూ.63 కోట్ల టీడీఆర్ ల్, సిరిపురం స్థలం డెవలెప్ మెంట్ అంశాలపైనా అవాస్తవాలు రాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూర్మన్న పాలెంలో 2022లోనే ఎంవీవీ పార్కు పేరిట రెండు వేల ఫ్లాట్లు నిర్మించామని, అక్కడ అవకతవకలు జరిగాయని సీఎం చంద్రబాబు ఎలా మాట్లాడతారని ప్రశ్నించారు. హయగ్రీవ ప్రాజెక్టుతో తనకేమీ సంబంధం లేదని, 2019లో జీవీ కోసం తాను రూ. 15 కోట్లు హామీ మాత్రమే ఇచ్చానని ఎంవీవీ గుర్తు చేశారు. హయగ్రీవ యజమాని జగదీశ్వరుడిపై 114కేసులున్నాయని చెప్పారు. మీడియా సమావేశంలో కూర్మన్నపాలెం ఫ్లాట్ నివాసితులు కూడా పాల్గొన్నారు. జైల్ లో ఉన్న హేమంత్ తన స్నేహితుడికి ఉత్తరం ఎలా ఇచ్చారన్న విషయమై ప్రభుత్వం విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అప్పటి కిడ్నాప్ లో ఆ ముగ్గురూ చనిపోయి ఉంటే తానే హత్య చేయించానని కూడా పత్రికల్లో వచ్చేవేమో అని ఎంవీవీ మండిపడ్డారు.

## దాడికి పాల్పడినా అసభ్యకరంగా ప్రవర్తించిన కఠిన చర్యలు

### నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి




**విశాఖ సిటీ పెన్ పవర్ ఆగస్టు 03 :**

పోలీసులపై దాడికి పాల్పడినా, బెదిరింపులకు పాల్పడినా, అసభ్యకరంగా ప్రవర్తించిన, వారి విధులకు అవరోధం కలిగించినా వారిపై కఠిన చర్యలు తీసుకున్న నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్., పోలీసులపై దాడి చేస్తే ఎవ్వరినీ ఉపేక్షించేది లేదని తెలిపిన నగర పోలీసు కమీషనర్ జూలై 13 వ తేదిన పికెట్ నందు విధులు నిర్వహిస్తూ , మద్యం త్రాగి దుర్భాషలాడుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకునే క్రమంలో కానిస్టేబుల్ పై దాడి కి పాల్పడి, తీవ్రమైన గాయం అయిన ఘటనలో ముద్దాయి పై 181/2024 , యు/స్ 121(2) నందు అరెస్టు చేసి రిమాండు కు పంపడం జరిగినది. జూలై 15 వ తేదిన మద్దిలపాలెం జంక్షన్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ విధులు నిర్వహి స్తున్న పోలీసుల విధులు ఆటంకపరుస్తూ, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుకు నిరాకరిస్తూ, బెదిరింపులకు పాల్పడిన ఐదుగురు వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటూ క్రైమ్ నెంబర్.యు/స్ 183/2024 132,351, ర్/డబ్లేయు 3(5) బీ.న్.స్ %ఇ% సెక్షన్ 185 %ఒ% మం.వి యాక్ట్ నందు ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి , 07 సంవత్సరాలు లోపు శిక్ష పడే అవకాశం ఉన్నందున 41(ఎ) నోటీసులు జారీ చేయడం జరిగినది. అదే విధముగా గత నెల 29 వ తేదిన ఎం.వి.పి పోలీస్ స్టేషన్ పరిధిలో తన భర్త ఇంటి వద్ద గొడవ చేస్తున్నాడనే ఫిర్యాదు మేరకు బ్లూ కోట్స్ విధులలో ఉన్న కానిస్టేబుల్ సిబ్బందితో అక్కడకు వెళ్లి సర్దిచెప్పే ప్రయత్నం చేయగా నిందితుడు నకుల్ ఫిస్ట్ తో సదరు కానిస్టేబుల్ ముఖం పై దాడి కి పాల్పడిన కేసులో క్రైమ్.336/2024 యు/స్ 132 అండ్ 109 అఫ్ భారతీయ న్యాయ సంహిత నందు అరెస్టు చేసి రిమాండుకు పంపడం జరిగినది. పై మూడు ఘటనల లో పోలీసు విధులకు ఆటంకం కలిగించినా, దాడులకు,బెదిరింపులకు పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరిగినది, కావునా విధులలో ఉన్న పోలీసులపై దాడులకు,బెదిరింపులకు పాల్పడి నా, వారి విధులకు ఆటంకం కలిగించినా ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించకుండా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని పోలీసు వారి హెచ్చరిక.

## కమనీయం అప్పన్న కల్యాణం సింహాచలం





**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 3**

శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి నిత్య కల్యాణం నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## శ్రీ స్వామివారి సహస్రనామార్చన



**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 3**

శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో స్వామివారి సహస్రనామార్చన నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపం లో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.



## రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు








**అనకాపల్లి, పెన్ పవర్, ఆగస్టు 3**

జిల్లా ఎస్పీ ఎం. దీపిక ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది కలిసి మద్యం, ఇసుక, గంజాయి, కోడిపందాలు మరియు జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి, రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేశారు. అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గవరపాలెం, పీలా వెంకటరెడ్డి వీధి బహిరంగ ప్రదేశంలో కోతాట ఆడుతున్న వారిపై అనకాపల్లి ఎస్సై సత్యనారాయణ వారి సిబ్బంది రైడ్ చేసి, 4 గురు నిందితులను అదుపులోకి తీసుకుని, రూ.11,150/- నగదు, పేక ముక్కలను స్వాధీనం, అలాగే బహిరంగప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 90 కేసులు నమోదు చేశారు. హెల్మెట్ రక్షణ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 315 కేసులు, మద్యం సేవించి వాహనాలు నడిపిన 22 మందిపైన కేసులు నమోదు చేశారు. ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 609 కేసులు నమోదు చేసి, ఈ-చలానా గా రూ.1,83,527లు విధించారు. జిల్లా పోలీసులు, సెబ్ అధికారులు దాడి చేసి, 13 కేసులు నమోదు చేసి, 11 మంది నిందితులను అదుపులోకి తీసుకుని, 12 లీటర్ల మద్యం, 22 లీటర్ల నాటు సారాను స్వాధీనం పరుచుకున్నారు. పోలీసు అధికారులు అసాంఘిక కార్యకలాపాలను నియంత్రించాలని, ఫిర్యాదుదారులకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు, నూతనంగా అమలవుతున్న మూడు చట్టాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టి, కొత్త చట్టాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

## నగర కీర్తి హస్తినలో..ఉత్తమ సేవలకు కేంద్రం గుర్తింపు

### దేశంలో తొలిసారి జీవన్ధాన్ అవార్డు అందుకున్న ఏపీ

### ఢిల్లీలో అవార్డు స్వీకరించిన రాష్ట్ర కో-ఆర్డినేటర్,విమ్స్ డైరెక్టర్ కె.రాంబాబు






**విశాఖ తూర్పు పెన్ పవర్ ఆగస్టు 3**

పేద ప్రజలకు జీవన్ధాన్ పథకంపై అవగాహన,అవయువాలు దానాన్ని ప్రోత్సహిస్తున్న ఏపీ ప్రభుత్వం అందిస్తున్న సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. ఈ క్రమంలోనే జాతీయ అవయువదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఢిల్లీలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమావేశ మందరంలో ప్రత్యేక కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వానికి లభించిన జీవన్ధాన్ అవార్డును రాష్ట్ర కో-ఆర్డినేటర్ విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు స్వీకరించారు.రాష్ట్ర విభజన తర్వాత ఏపీ రాష్ట్రంలో ఇతర రాష్ట్రాలకు ధీటుగా అవయువాలను దానం చేయడంతో పాటు,ప్రజలకు విస్తృత అవగాహణ కార్యక్రమాలు నిర్వహించిన సేవలను గుర్తించి దేశ వ్యాప్తంగా అందించే ఈ అవార్డులను తొలిసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దక్కింది. ఈ అవార్డును కేంద్ర, ఆరోగ్యశాఖ మంత్రిత్వశాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్, నీతి అయోగ్ సభ్యులు డాక్టర్ వినోద్ కె. పాల్, ఆరోగ్యశాఖ సెక్రటరీ ఎస్.హెచ్. అపూర్వ చంద్ర, డాక్టర్ అతుల్ గోయల్ చేతుల మీదుగా ఈ అవార్డును డాక్టర్ కె. రాంబాబు అందుకున్నారు. ఈ సందర్భంగా ఏపీ జీవన్ధాన్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.రాంబాబు మాట్లాడుతూ ఇదే స్పూర్తితో విద్యార్థి దశ నుంచి ప్రత్యేకంగా అవయువదానంపై ప్రజలకు అవగాహన కల్పించేలా కృషి చేస్తామని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు ఆదేశాలను పాటిస్తూ ఈ పథకాన్ని మరింత పక్కగా అమలు చేస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు.

## పచ్చిమి ఎమ్మెల్యే గణబాబును కలిసిన..గోపాలపట్నం పూర్వ విద్యార్థుల సంఘ సభ్యులు







**గోపాలపట్నం, పెన్ పవర్, ఆగస్టు 3**

ఎస్ వి ఎల్ ఎన్, జిల్లా పరిషత్ హై స్కూల్ గోపాలపట్నం పూర్వవిద్యార్థులు సంఘం సభ్యులు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబుని గౌరవప్రదం కలవడం జరిగింది. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ, 1963 బ్యాచ్ నుండి ఇప్పటి వరకు ఉన్న విద్యార్థులనందరిని కలసి, ఒకే వేదిక పైకి తీసుకురావడం గర్వనీయమన్నారు. పాఠశాల అభివృద్ధికి తనవంతు సాయం అందిస్తానని, పాఠశాలకు ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకొని వస్తే తప్పక పరిష్కరిస్తానని చెప్పారు. నూతన కమిటీ సభ్యులందరిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేని దుశ్శాలువా కప్పి, పుష్పగుచ్ఛమిచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మజ్జూరి శ్రీనివాసరావు, సెక్రటరీ ప్రసాద్ బాబు, సీనియర్ పూర్వ విద్యార్థి సుంకరణం వెంకట రమణ మూర్తి, బి.దేవి, బంగారమ్మ, ఖలీళ్ ఉల్ రహిమాన్, అల్లం రమేష్, జి.వి.యస్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.